www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల, సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 123 | శనివారం | 01, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# దేశ రక్షణకు ఇంజనీర్లను తయారు చేద్దాం..

- హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ గా ప్రకటించాలి
- హైదరాబాద్ గచ్చిబౌలీలో విజ్ఞాన్ వైభవ్ -2025 కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,ఫిబ్రవరి28(వార్త వేదిక సూర్య):** ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉంది. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం కొన్ని దశాబ్దాలుగా దేశ రక్షణలో అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. బీడీఎల్, డీఆర్ డీఓ, మిదాని, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయి.ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయి. దేశాన్ని రక్షించడంలో మన హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోంది. లక్షలాది మంది విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసుకున్నాం. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతి ఏటా లక్షకు పైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళుతున్నారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నాం. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థ వంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్ని స్తున్నాం.దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యం. స్వాతంత్ర్యానికి ముందు కూడా, తర్వాత కూడా హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్ఎఎల్, మిదాని, డీఆర్‌డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయి. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయి. గతంలో మీతో చర్చించినట్టుగా హైదరాబాద్–బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటిం చాలి. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయి. రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయి.అందుకోసం మీ సహకారం, మద్దతు అవసరం. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు మేము ప్రయత్నిస్తాం.

మిగతా 2లో..




## మోదీని గద్దె దించే వరకు కష్టపడాలి

- మన సక్సెస్ స్టోరీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రాహుల్ గాంధీని ప్రధానిని చేసేవరకు విశ్రమించవద్దు
- టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి28(వార్త వేదిక సూర్య):** మీనాక్షి నటరాజన్‌గారి లాంటి వారిని ఇంచార్జ్‌గా నియమించినందుకు రాహుల్‌గాంధీకి కృతజ్ఞతలు.పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి. ఇది నిరంతర ప్రక్రియ.

మిగతా 2లో..



## కిషన్ రెడ్డి అడ్డుపడటం వల్లే మెట్రో ఆగింది

- మేం మోదీ ఆస్తులనో, కిషన్ రెడ్డి ఆస్తులనో అడగడం లేదు
- దక్షిణాది రాష్ట్రాలను ఆర్థికంగా రాజకీయంగా నిర్వీర్యం చేసే కుట్ర
- మేం ఢిల్లీకి వెళ్లి లిక్కర్ దందా చేయడంలేదు
- సీట్ల ప్రాతిపదికన పునర్విభజన చేపట్టాలి
- ఏపీలో మీ ప్రభుత్వంలో ఉన్నా ఎందుకు ఎస్సీ వర్గీకరణ చేయడంలేదు?
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్
- గాంధీ భవన్ ప్రెస్ మీట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి28(వార్త వేదిక సూర్య):** మోదీ గుజరాత్ నుంచి రైళ్లల్లో నోట్ల కట్టలు పంపిస్తున్నట్లు కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారు. మేం మోదీ ఆస్తులనో, కిషన్ రెడ్డి ఆస్తులనో అడగడం లేదు. రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటినే కేంద్రాన్ని అడుగుతున్నాం. కిషన్ రెడ్డి అడ్డుపడటం వల్లే మెట్రో ఆగింది. మూసీకి నిధులు అడిగితే అవహేళన చేస్తున్నారు. సబర్మతిని, గంగానదిని, యమునా నదిని వాళ్లు ప్రక్షాళన చేయొచ్చు కానీ మేం మూసీని ప్రక్షాళన చేయొద్దా? కిషన్ రెడ్డి వందశాతం సైంధవ పాత్ర పోషిస్తున్నాడు. రీజనల్ రింగ్ రోడ్ పై ఆనాడు మోడీ స్పష్టమైన ప్రకటన చేసింది నిజం కాదా ఎందుకు మెట్రోను కేంద్రమంత్రివర్గ ఎజెండాలో పెట్టడంలేదు?

ఎజెండాలో పెట్టొద్దని మంత్రివర్గంపై ఒత్తిడి తెస్తోంది ఎవరు? ఈ ప్రాంతానికి ప్రత్యేకమైన ప్రాజెక్టు ఏమైనా తెచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలి మీరు బెదిరిస్తే భయపడటానికి

మిగతా 2లో..

## సబ్సిడీలు, మార్జిన్ మనీ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం

- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలి
- బ్యాంకర్ల త్రైమాషిక సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




**హైదరాబాద్,ఫిబ్రవరి28(వార్త వేదిక సూర్య):** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం బేగంపేటలో బ్యాంకర్ల సమీక్ష సమావేశంలో ఆయన ప్రసంగించారు. గత పది సంవత్సరాల పాటు పరిపాలించిన వారు సంక్షేమ కార్పోరేషన్లు అన్నిటిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. సబ్సిడీలు, మర్జిన్ మనీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

స్వయం ఉపాధి పథకాలకు బ్యాంకర్స్ తో కలిసి సుమారు 6,000 కోట్ల విలువైన ఉపాధి పథకాలను మార్చి 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తిలో ప్రారంభిస్తారని, స్వయం ఉపాధి పథకాల పంపిణీ, సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఓ పండుగలా నిర్వహిస్తుందని తెలిపారు. ఇవి రాష్ట్ర జిడిపిని పెంచుతాయి అన్నారు.

రైజింగ్ తెలంగాణలో బ్యాంకర్స్ పాత్ర కీలకమని, ప్రపంచాన్ని ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్కిల్ యూనివర్సిటీ, ఐటిఐ ల అడ్వాన్స్మెంట్ ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరులను, రెప్పపాటు కూడా అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా, శాంతి భద్రతలు మంచి వాతావరణం కల్పించి ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితంగా

మిగతా 2లో..

## మామునూర్ ఎయిర్ పోర్ట్‌కి కేంద్రం గ్రీన్ సిగ్నల్

### రోడ్లు, భవనాలు, సినిమతోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):** వరంగల్ జిల్లా మామునూర్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిని మంజూరీ చేసిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మామునూర్ ఎయిర్ పోర్ట్ కు అనుమతిని మంజూరీ చేస్తూ కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కు లేఖ ద్వారా తెలియజేసినట్లు మంత్రి తెలిపారు. మామునూర్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, తిరిగి కార్యకలాపాలు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విమానాశ్రయ ప్రాధికార సంస్థ అభ్యర్థనకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి పలుదఫలుగా చర్చలు జరిపి ప్రాజెక్టు పట్టాలెక్కించడంలో చొరవ చూపడంతోనే ఇవ్వాల అన్ని అనుమతులు మంజూరీ అయ్యాయని మంత్రి తెలిపారు.

గత పదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్ఓసి అడ్డంకిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జీఎంఆర్ సంస్థ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి, బోర్డులో పెట్టి ఎన్వోసీ ఇచ్చేలా చేశారు.

మిగతా 2లో..

## పండగపూట విద్యార్థులను పస్తులుంచడమే ప్రజాపాలనా?

- పరాకాష్టకు చేరిన ప్రజాపాలన
- విషాదంలో మంత్రుల వినోదం
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి28(వార్త వేదిక సూర్య):** పరాకాష్టకు చేరిన ప్రజాపాలన. విషాదంలో మంత్రుల వినోదం. హెలికాప్టర్ యాత్రలు.. చేపకూర విందులు. హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం. "అన్నం వండలేదు గుడిలో తినండి" అని విద్యార్థులకు ఆదేశాలు ఇచ్చిన నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది. కొండనాగులలోని ఎస్టీ బాలుర హాస్టల్లో శివరాత్రి పండుగ రోజు 380 మందికి గాను 200 మంది విద్యార్థులు ఉన్నారు.అయితే మధ్యాహ్న భోజనం గుదిబండ శివాలయంలో చేసే అన్నదానానికి వెళ్ళి తినాలని, రాత్రి భోజనం కోసం వీరం రామాజి పల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని విద్యార్థులకు చెప్పి వంట చేయడం మానేశిన హాస్టల్ సిబ్బంది.

భోజనం కోసం అంత దూరం నడిచి వెళ్ళే ఓపిక లేక పస్తులు ఉన్న విద్యార్థులు.పండగ పూట విద్యార్థులకు కనీసం భోజనం పెట్టకుండా, అన్ని కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి తినమని చెప్పడం ఏంటి అని ఆగ్రహం వ్యక్తం చేసిన స్థానికులు, విద్యార్థుల తల్లి తండ్రులు. పండగపూట విద్యార్థులను పస్తులుంచడమే ప్రజాపాలనా ?

## పింక్ బుక్‌లో అందరి చిట్టా రాసుకుంటాం

- సీఎం సొంత జిల్లా నుంచి చెబుతున్నా... కచ్చితంగా పింక్ బుక్ మైంటైన్ చేస్తాం
- బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఎవరినీ వదిలిపెట్టం
- SLBC సహాయక చర్యలను వదిలేసి కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కు మంత్రులు వెళ్లడం సిగ్గుచేటు
- కార్మికుల ప్రాణాలంటే కాంగ్రెస్‌కు లెక్క లేదా?
- బీసీ రిజర్వేషన్ల పెంపునకు మూడు వేర్వేరు బిల్లులను పెట్టాలి
- కుల సర్వే నివేదికను బహిర్గతం చేయాలి
- నాగర్ కర్నూల్ జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**నాగర్ కర్నూల్,ఫిబ్రవరి28(వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వేధించే వారు ఎంత పెద్ద నాయకులైనా, అధికారులైనా వదిలిపెట్టేలేదే లేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. "సీఎం సొంత జిల్లా నుంచి చెబు తున్నా... కచ్చితంగా పింక్ బుక్కు మైంటైన్ చేస్తాం. పింక్ బుక్కులో అందరి చిట్టా రాసుకుంటాం. మాకూ టైమ్ వస్తుంది... అప్పుడు అందరి సంగతి చెప్తాం" అని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.

తెలంగాణ జాగృతి అధ్వర్యంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనడానికి శనివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత సింగోటంలోని శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారి దేవాలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నారని, చిన్న విమర్శ చేసినా, ప్రశ్నించినా అక్రమ కేసులు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. శ్రీధర్ రెడ్డి అనే కార్యకర్తను దారుణంగా చంపేసినప్పటికీ పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేయడం లేదని, కాంగ్రెస్ నాయకులు హంతకులకు కొమ్ముకాస్తున్నారని ధ్వజ మెత్తారు.

"మా మీటింగు కోసం ఫ్లెక్సీలు కడితే పరమేశ్వర్ అనే కార్యకర్తపై మంత్రి జూపల్లి దాడి చేయించారు. ఇదేమి రాజ్యం? కాంగ్రెస్ నాయకులు ఎందుకు భయ పడుతున్నారు? బీఆర్ఎస్ పార్టీని చూస్తేనే కాంగ్రెస్ నాయకులకు భయం పుడుతోంది" అని వ్యాఖ్యా నించారు. కొల్లాపూర్ నియోజక వర్గానికి జూపల్లి కృష్ణారావు టూరిస్ట్ మంత్రిగా వ్యవహరిస్తున్నారని, ఎప్పుడో ఒకసారి మాత్రమే ఆయన నియోజకవర్గానికి వస్తున్నారని విమర్శించారు. సన్న వడ్లకు బోనస్ అని చెప్పి రాష్ట్ర

మిగతా 2లో..

# మోదీని గద్దె దించే వరకు కష్టపడాలి

(మొదటి పేజీ తరువాయి)

ఒకరోజుతో ముగిసేది కాదు. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించు కుంటూ ముందుకు వెళ్లాలి. పార్టీ జెండా మోసినవారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుంది. పార్టీ కోసం కష్టపడినవారికే నామినేటెడ్ పదవులు ఇచ్చాం.సుదీర్ఘకాలంగా పని చేసినవారికి కొంతమందికి అవకాశాలు రాలేదు. వారిని కాపాడుకోవా ల్సిన బాధ్యత పార్టీపై ఉంది. రాబోయే రోజుల్లో వారికి తప్పకుండా ప్రాధాన్యత కల్పిస్తాం. వివిధ జిల్లాల్లో ఖాళీగా ఉన్న కార్పొరేషన్లు, మార్కెట్ కమిటీలు, నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయాల్సి ఉంది. మార్చి 10 లోగా అన్ని జిల్లాల్లో నియామకాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ మంత్రులకు ఆదేశాలు ఇస్తున్నాం. పదవులు వచ్చిన వారూ పార్టీ కోసం కష్టపడాలి. పనితీరు సరిగా లేని వారికి రిన్యూవల్ ఉండదు. మంచిని మైక్ లో చెప్పండి. చెడును చెవిలో చెప్పాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా.

రూ.4200 కోట్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేసింది. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నాం. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచడంతోపాటు భూమిలేని పేదల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తున్నాం. మన సక్సెస్ స్టోరీని మనమే చెప్పుకోవాలి. మన ప్రభుత్వం కులగణన చేసి దేశానికే ఆదర్శంగా నిలిచింది.

పెద్ద పెద్ద విమర్శకులు కూడా మన ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. మన సక్సెస్ స్టోరీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. దేశంలోనే అత్యధిక విదేశీ పెట్టుబడుల్ని ఆకర్షిస్తున్న రాష్ట్రం తెలంగాణ. ఇది మన చిత్తశుద్ధికి నిదర్శనం. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నాం. స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకుంటున్నాం. దేశానికి మేం ఒక కొత్త మోడల్ ను క్రియేట్ చేస్తున్నాం. రాహుల్ గాంధీని ప్రధానిని చేసే వరకు మనమంతా కసితో పనిచేయాలి. మోదీని గద్దె దించే వరకు మనం కష్టపడాలి. రాహుల్ గాంధీ పట్టుదలతోనే కులగణన, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేయగలిగాం. రాష్ట్రంలో అధికారంలో ఉంటేనే ఇన్ని చేయగలిగితే దేశంలో కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకొస్తే ఇంకెన్ని చేయొచ్చు. దేశ ప్రజలకోసం రాహుల్ గాంధీ గ్రామగ్రామాన తిరుగు తున్నారు. అలాంటి రాహుల్ గాంధీని ప్రధానిని చేసేవరకు విశ్ర మించొద్దు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ఎజెండాగా పని చేయాలి.

## కిషన్ రెడ్డి అడ్డుపడటం వల్లే

# మెట్రో ఆగింది

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరు. మేం రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన నిధులే అడుగుతున్నాం. కిషన్ రెడ్డి ఒక్కరోజైనా మోడీ దగ్గర తెలంగాణ రాష్ట్రానికి కావలసినవి ఏమైనా అడిగారా? ఏ పార్లమెంట్ సమావేశంలో మీరు మాట్లాడారో చెప్పండి? ఖచ్చితంగా కిషన్ రెడ్డిది సైంధవ పాత్రనే. కెసిఆర్ దిగిపోయారనే బాధతో కిషన్ రెడ్డి మాపై పడుతున్నారు. తెలంగాణకు కిషన్ రెడ్డి ఎన్ని నిధులు తెచ్చారో కిషన్ రెడ్డి చెప్పాలి. బీజేపీ కూటమి అధికారంలో ఉన్న పక్క రాష్ట్రంలో ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. బీజేపీ అధికారంలో ఉన్న బీహార్ , యూపీ లాంటి రాష్ట్రంలో ముస్లింలు బీసీ రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. అక్కడ ఎందుకు రద్దు చేయించడంలేదు? ఏపీలో మీ ప్రభుత్వంలో ఉన్నా ఎందుకు ఎస్సీ వర్గీకరణ చేయడంలేదు? కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి లేకనే కులగణనపై విమర్శలు చేస్తున్నారు. తమిళనాడుకు మెట్రోకు అనుమతిస్తారు కానీ తెలంగాణకు ఎందుకివ్వరు కిషన్ రెడ్డి అడ్డుపడటం వల్లే మెట్రోకు అనుమతులు ఇవ్వడంలేదు. ఎప్పటిలోగా మెట్రోకు అనుమతులు తెస్తారో కిషన్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలి.కులగణనలో పాల్గొనాలని కెసిఆర్ ను కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు డిమాండ్ చేయడంలేదు? లోపాలు ఉన్నాయని విమర్శించేవారు ఎక్కడ లోపాలు ఉన్నాయో చెప్పండి.

బీసీలకు అన్యాయం చేయాలనుకునే కిషన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారు.. బిజెపి, బీఆరెస్ చీకటి ఒప్పందాన్ని ఎండగడతాం. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ ముందుకెళ్తాం. మేం ఢిల్లీకి వెళ్లి లిక్కర్ దందా చేయడంలేదు. రాష్ట్రానికి కావాల్సినవి అడుగుతున్నాం. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర జరుగుతోంది.

శాశ్వతంగా అధికారంలో ఉండేందుకు బీజేపీ కుట్రలు చేస్తోంది. జనాభా ప్రాతిపదికన పునర్విభజన చేస్తే దక్షిణాది తీవ్రంగా సంక్షోభంలో కూరుకుపోతుంది. సీట్ల ప్రాతిపదికన పునర్విభజన చేపట్టాలి. దక్షిణాది రాష్ట్రాలను ఆర్థికంగా రాజకీయంగా నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోంది. బీజేపీ కుట్రలను సాగనివ్వం. ధీటుగా ఎదుర్కొంటాం.

## మామునూర్ ఎయిర్ పోర్ట్‌కి కేంద్రం గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

దీంత హయిల్ తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల నిబంధనను సవరిస్తూ ఎన్ఓసి ఇచ్చారు. ఇప్పుడు ఎన్ ఓ సి ని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదించిందని మంత్రి తెలిపారు. ఈ మేరకు కేంద్ర పౌరవిమానయాన మంత్రిత్వశాఖ కార్యదర్శి అమిత్ కుమార్ జా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ కు లేఖ ద్వారా తెలిపినట్లు మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి సహకారంతో.. ఎయిర్ పోర్టు నిర్మాణం మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

విమానాశ్రయ ప్రాధికార సంస్థ ఏ ఏ ఐ యువో నెం పి ఎల్ జి/501/ వరంగల్ /2025/80 తేదీ 03.02.2025 ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం 05.12.2024 మరియు 17.11.2024 తేదీలలో పంపిన లేఖలను ప్రస్తావిస్తూ, హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ మామునూర్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' జారీ చేసినట్లు లేఖలో పేర్కొందని తెలిపిన మంత్రి అందుకు సంబంధించిన లేఖను విడుదల చేశారు.

మామునూర్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి కావాల్సిన 253 ఎకరాల అదనపు భూమిని తెలంగాణ ప్రభుత్వం విమానాశ్రయ ప్రాధికార సంస్థకి అప్పగించేందుకు ఇంతకు ముందే 205 కోట్ల రూపాయలను విడుదల చేసిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి.. ఎయిర్ పోర్టుకు కావాల్సిన అన్ని అనుమతులు రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

### కేంద్ర ప్రభుత్వం - హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ మధ్య ఒప్పందం :

హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మించేటప్పుడు కేంద్రంతో.. హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సంస్థ చేసుకున్న ఒప్పందంలోని క్లాజ్ 5.2లో 25 సంవత్సరాల లోపల, 150 కిలోమీటర్ల పరిధిలో ప్రస్తుతం అందుబాటులో ఉండి అభివృద్ధి చేసేవి మరియు మరో కొత్త దేశీయ/అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుమతించరాదని ఆనాడు %ూ×ూా%కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. దీంతో ఈ పరిధిలో రాష్ట్రంలో ఇప్పటి వరకు మరో ఎయిర్ పోర్టు నిర్మాణం జరగలేదు.

అయితే, రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి అభ్యర్థన మేరకు HAIL తన బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని మామునూర్ విమానాశ్రయ అభివృద్ధికి అంగీకారం తెలిపింది.

# పింక్ బుక్‌లో అందరి చిట్టా రాసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం బోగస్ చేసిందని, రైతు భరోసా, రుణమాఫీ గ్రామాల్లో సగం మందికి కూడా రాలేదని ఎండగట్టారు.

బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ... కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీటిని అందించిన ఘనత కేసీఆర్ దని, పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులు కేసీఆర్ హాయంలో 60 శాతానికి పైగా పూర్తయ్యాయని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం నార్లాపూర్ వద్ద పంప్ హౌజ్ ను కూడా ప్రారంభించిందని, ఇప్పుడున్న ప్రభుత్వం నిజంగా నీళ్లు ఇవ్వాలనుకుంటే 8 టీఎంసీల నీటిని ఎత్తిపోయడానికి వ్యవస్థ సిద్ధంగా ఉందని తెలిపారు. గత 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల్లో ఒక తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని ఎండగట్టారు.కొడంగల్ - నారాయణపేట్ ఎత్తిపోతల పథకం వల్ల పాలమూరు రంగారెడ్డి కంపోనెంట్స్ తీసివేయడం వల్ల 4.5 లక్షల ఎకరాలకు నష్టం జరుగుతుందని, ఈ ప్రాజెక్టుకు బీమా నుంచి కాకుండా జూరాల నుంచి నీటిని తీసుకుంటే మంచిదని ఇంజనీర్లు చెబుతున్నారని, ప్రభుత్వం ఈ సూచనను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. కేసీఆర్ ఉన్నప్పుడు సక్రమంగా, సకాలంలో రైతులకు యూరియా లభించేదని, కానీ ఇప్పుడు ఎందుకు రైతులకు యూరియా అందుబాటులో లేదు ? అని ప్రశ్నించారు. కేంద్రంతో కొట్లాడి కేసీఆర్ రాష్ట్రానికి ఎంత మేర యూరియా అవసరం అవుతుందో ముందే తెప్పించేవారని, ఇప్పుడు ప్రభుత్వం ఏదీ పట్టనట్టు వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

కేసీఆర్ హయాంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ ను 11.5 కిమీ తవినప్పుడు ఒక్క ప్రమాదం కూడా జరగలేదని, కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగి నట్లు కార్మికులు చెబుతున్నదాన్ని బట్టి అర్థమవుతోం దన్నారు. మట్టి, రాళ్లు పడుతున్నాయని కార్మికులు చెబు తున్నా ఏం కాదని చెప్పి పని చేయించారని అన్నారు. 8 మంది ప్రాణాలు ఎస్ఎల్బీసీ సొరంగంలో కొట్టుమిట్టాడు తుంటే ఢిల్లీ నుంచి కాంగ్రెస్ దూత వచ్చారని మంత్రులు సంఘటనా స్థలం నుంచి వెళ్లిపోయారని తెలిపారు. ఒక్క మంత్రి కూడా సంఘటనా స్థలం వద్ద లేరంటే ప్రాణాలంటే కాంగ్రెస్ నాయకులకు లెక్కలేనితనమో అర్థమవుతోందని చెప్పారు.

తక్షణమే మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు నెలకు 2500, ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలని చేశారు. హాస్టళ్లలో కనీసం సరైన భోజనం పెట్టడం కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన బిడ్డలు చనిపోవడం మొదలైందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ ఫీజు రియింబర్స్ జరగక చదువులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని, అంబేద్కర్ ఓవర్ సిస్ స్కాలర్ షిప్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నరని ఆందోళన వ్యక్తం చేశారు. మేఘా కృష్ణా రెడ్డి వంటి కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం.... ప్రజలను నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దవాళ్ల వైపే చూస్తుంది... ప్రజల వైపు కాదని స్పష్టం చేశారు.

అలాగే, నాగర్ కర్నూల్ లో జరిగిన బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వే పూర్తి నివేదికను బయటపెట్టాలని, గ్రామాల వారీగా కులాల వారీగా జనాభాను బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు వేర్వేరు బిల్లులను పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. ఒకటే బిల్లు పెడితే మొదటికే మోసం వస్తుందని తొలి నుంచీ తాను వాదిస్తున్నానని,దాంతో మూడు బిల్లులను పెట్టాలని ప్రతిపాదించామని, మూడింటికి ఒకే బిల్లు పెడితే కోర్టుల్లో నిలవదని వివరించారు.

కాంగ్రెస్ చేపట్టిన కుల సర్వే తప్పుడు తడఖగా ఉందని ఎండగట్టారు. 2014 కేసీఆర్ జరిపిన సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నట్లు తేలిందని, ఇప్పుడు కాంగ్రెస్ చేసిన సర్వేలో 46 శాతం బీసీలు ఉన్నట్లు తేలిందని, ఈ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో బీసీల జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చూపిస్తున్నదని విమర్శిం చారు.

స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీ హక్కులకు రాజ్యాంగ రక్షణ రాకపోవడం బాధాకరమని, చట్టసభల్లో బీసీలు ఎంత మంది ఉన్నారో చూస్తే పరిస్థితి అర్థమవుతోందని తెలిపారు. బీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో ఇండియా అమెరికాను దాటి పోయేదని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ రక్షణ కలగాలంటే బీసీల కులాల జనాభాను లెక్కబెట్టడం అవస రమని, దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ కులగణన జరగాలని ఆకాంక్షించారు.

## నడి సముద్రంలో భారీ అగ్ని ప్రమాదం

- ప్రమాదంలో 18 మంది ప్రాణాలు

**ముంబై:** అలీబాగ్ కోస్టల్ తీరానికి దాదాపు 6 నుంచి 7 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. రాకేష్ గన్ కు చెందిన ఒక ఫిషింగ్ బోట్ అగ్నికి ఆహుతైంది. రాకేష్ గన్ కు చెందిన ఒక ఫిషింగ్ బోట్ అగ్నికి ఆహుతైంది. సమాచారం అందిన వెంటనే ఇండియన్ కోస్టల్ గార్డ్స్, నావికా దళం అప్రమత్తమయ్యారు. హుటాహుటీన ప్రమాదం




జరిగిన ప్రదేశానికి చేరుకుని పడవలో ఉన్న 18 మంది సిబ్బందిని సురక్షితంగా రక్షించ గలిగారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. మునుముందు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సముద్ర భద్రతా సంస్థలను అప్రమత్తం చేశారు.






# త్వరలో హెల్త్ టూరిజం పాలసీ

- డాక్టర్‌గా నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హుడు
- ఫ్యామిలీ డాక్టర్ విధానం మళ్లీ రావాలి
- రాబోయే రోజుల్లో డేటానే పెద్ద ఎస్సెట్
- పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత నాగేశ్వర రెడ్డి సన్మాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి28(వార్త వేదిక సూర్య):** తెలుగు జాతి నుంచి ఒక డాక్టర్ గా నాగేశ్వర్ రెడ్డి గారికి అరుదైన అవకాశం దక్కింది. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులను దక్కించుకున్నారు. ఆయన భారతరత్నకు కూడా అర్హుడు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో హెల్త్ టూరిజం పాలసీని తీసుకురాబోతోంది..

రాష్ట్ర ప్రజలకే కాదు. ఇతర దేశాలకు తెలంగాణలో సేవలందించేలా రాష్ట్రాన్ని హెల్త్ హబ్‌గా మార్చాలన్నదే మా ప్రయత్నం. దేశంలో మొట్టమొదటిసారిగా ఆరోగ్యశ్రీద్వారా పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించేందుకు వైఎస్ శ్రీకారం చుట్టారు. మా ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచి పేదలకు వైద్యం అందిస్తోంది. గతంలో ఫ్యామిలీ డాక్టర్స్ ఉండేవారు. కానీ ఈ రోజుల్లో ఆ సంబంధాలు కనుమరుగయ్యాయి. ఒక కుటుంబ సభ్యుడిలా మనలో ధైర్యాన్ని నింపి చికిత్స అందించే ఫ్యామిలీ డాక్టర్ విధానం మళ్లీ రావాలి.

రాష్ట్ర ప్రజలకు హెల్త్ ప్రొఫైల్‌తో కూడిన కార్డులను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఆస్తులు ఎస్సెట్ కాదు. రాబోయే రోజుల్లో డేటానే పెద్ద ఎస్సెట్. వెయ్యి ఎకరాల్లో ఎయిర్ పోర్టుకు దగ్గరలో హెల్త్ క్యాంపస్ ను క్రియేట్ చేసే ఆలోచన చేస్తున్నాం. రాష్ట్రాన్ని హెల్త్ హబ్ గా మార్చేందుకు నాగేశ్వర్ రెడ్డి లాంటి వారి సహకారం అవసరం. ఆయనకు అండగా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.

# సబ్సిడీలు, మార్జిన్ మనీ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

దావోస్‌లో 1.80 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయని తెలిపారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చెప్పడమే కాదు చేసి చూపామని తెలిపారు. ఈ ఒక్క రంగానికి 52,000 కోట్లు కేటాయించామని తెలిపారు. రెండు నుంచి మూడు నెలల వ్యవధిలోనే రైతు రుణమాఫీ కింద సుమారు 22 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. భారతదేశ చరిత్రలో ఇది ఒక రికార్డు అన్నారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం బాగా వృద్ధి సాధిస్తుందని ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

దేశ ఆలోచనను ముందుకు తీసుకుపోయే కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేపట్టినట్లు తెలిపారు. వెయ్యి మెగావాట్లు ఉత్పత్తి లక్ష్యంగా సోలార్ కంపెనీలతో ఎంఓయూ కుదుర్చుకున్నట్లు వివరించారు. మహిళలను ప్రోత్సహించేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని కోరారు.

మూసి నిర్వాసిత మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తాం అన్నారు. ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించినట్లు తెలిపారు. కోటి మంది జనాభా ఉండే హైదరాబాద్ నగరంలో మహిళలకు ఆర్థిక చేయూత ఇస్తాం అన్నారు.

లక్షలాది మందికి ఉపాధి కల్పించే MSME సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు బ్యాంకర్లు ఆర్థిక చేయుత అందించాలి అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కొన్ని ప్రాంతాలకు పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలు, వర్గాలు అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుంది అన్నారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని బడ్జెట్ కు ముందు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. 10 సంవత్సరాల తర్వాత సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లుగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది అందుకు అనుగుణంగా బ్యాంకర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి

- మహిళల కోసం ప్రతి నియోజకవర్గంలో మినీ ఇండస్ట్రియల్ పార్క్
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఫిబ్రవరి28(వార్త వేదిక సూర్య):** లక్డీకాపూల్ రెడ్ హిల్స్ లోని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్ టీసీసీఐ) భవన్ లో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ శాసనసభ్యులు, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్ ప్రైజెస్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన "రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎంఎస్ఎంఈ(ఎంఎస్ఎంఈ) 2024: ఎ టోకెన్ ఆఫ్ గ్రాటిట్యూడ్ టూ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ" కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 'మినీ ఇండస్ట్రియల్ పార్క్'ను మహిళల కోసం అభివృద్ధి చేస్తాం. ఈ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తాం. ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే ఈ సమాజం అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్ లో దళితులకిచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. కాంగ్రెస్ అంటేనే దళితులు.. దళితులు అంటేనే కాంగ్రెస్. దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే.

ఓవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవైపు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాం. 2017 నుంచి సబ్సిడీల కింద పారిశ్రామికవేత్తలకు అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు పైగా ఉన్నాయి. వీటిలో రూ.2200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాలి. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుపై దృష్టి సారించాం. వచ్చే నెల(మార్చి) చివరి నాటికి రూ.300 కోట్లు చెల్లిస్తాం. దేశంలో ఎక్కువ మంది కార్మికులు ఎంఎస్ఎంఈ రంగంలోనే ఉపాధి పొందుతున్నారు. కానీ.. దురదృష్టవశాత్తు ఇప్పటీ వరకూ ఎంఎస్ఎంఈలకు ప్రత్యేకంగా పాలసీ అంటూ ఏదీ లేదు. రాహుల్ గాంధీ సూచనల మేరకు మేం ప్రత్యేకంగా పాలసీని తీసుకొచ్చాం. క్షేత్రస్థాయిలో శాస్త్రీయంగా అధ్యయనం చేసి.. నిపుణులను భాగస్వామ్యం చేసి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ పాలసీని రూపొందించాం. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల కోరిక మేరకు.. వారికి మరింత ప్రయోజనం చేకూరేలా ఈ పాలసీ ఆపరేషనల్ గైడ్ లైన్స్ ను తయారు చేస్తాం.




ప్రొక్యూర్ మెంట్, కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేస్తాం. శాస్త్రీయంగా అధ్యయనం చేసి ప్రత్యేక పాలసీలను తీసుకొస్తాం. ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటాం. పరిశ్రమల స్థాపనలో వారికి ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తాం. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది.

బ్యాంక్ ల నుంచి రుణాలు పొందటంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. కుటీర పరిశ్రమలకు అండగా నిలుస్తాం. వాటిని ప్రోత్సహిం చేందుకు చర్యలు తీసుకుంటాం. ఈ ఏడాది ఏప్రిల్ మొదటి వారంలో ఎస్సీ, ఎస్టీ ఎమ్మె ల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారు లతో కూడిన ప్రత్యేక బృందం తమిళనాడు, కర్ణాటకలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తుంది. ఆయా ప్రభుత్వాలు దళిత పారిశ్రామిక




వేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహకాలపై ప్రత్యేకంగా అధ్యయనం చేస్తుంది. ఆ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం దళిత పారిశ్రా మికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసు కుంటుంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్, కడియం శ్రీహరి, రాంచందర్ నాయక్, మందుల సామెల్, వెద్మ భోజ్జు, నాగరాజు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


## హిందూత్వ శక్తులను ఎదిరించి ప్రజా అభివృద్ధి కోసం

# పనిచేసేది కమ్యూనిస్టులే : ఎం.డి అబ్బాస్

**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 28(వార్త వేదిక సూర్య):**
దేశంలో హిందుత్వ శక్తులను ఎదిరించి ప్రజాభివృద్ధి కోసం పనిచేసేది ప్రజల సమస్యలపై పోరాడేది సిపిఎం పార్టీ నని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మహ్మద్ అబ్బాస్ అన్నారు. సిపిఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ప్లీనరీ సమావేశం ఐ .ఎస్.సదన్ క్రాస్ రోడ్ సంతోష్ నగర్ లోని అలం ఖుదీ మీరి భవన్లో 28 నాడు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి నాయకత్వంలో నడుస్తున్న ఎన్డీఏ కూటమి హిందుత్వ అరాచక శక్తులను ఎంకరేజ్ చేస్తుందని విమర్శించారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ఎన్.డి.ఏ కూటమి కులం పేరుతో, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను పెంచుతోందని విమర్శించారు.

కింది నుంచి పై వరకు పైనుంచి కింది వరకు ప్రతి సంస్థలో, ప్రభుత్వ శాఖల్లో ఆర్ఎస్ఎస్ అనుచరులను చేర్పించి ప్రస్తుత రాజ్యాంగాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.

ఒకవైపు ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెడుతూ నిరుద్యోగ సమస్యను పెంచుతోందని, మరోవైపు నిత్యవసర సరకుల ధరలను పెంచుతూ ప్రజలను ఆకలితో అలమటించేలా వ్యవహరిస్తోందని విమర్శించారు.



భారతదేశం బాగా అభివృద్ధి చెందుతోందని చెప్తూ దేశ ఆర్థిక వ్యవస్థ అంతా కేవలం టాటా బిర్లా. ఆదాని. అంబానీల చేతుల్లో ఇరికించారని విమర్శించారు. కారణంగా దేశం అభివృద్ధి అన్న విషయం పక్కకు వెళితే జిడిపి రోజురోజుకు పడిపోతుందని తెలిపారు. ప్రభుత్వ విధానాలు ఇలా ఉండగా ప్రజల కష్టాలకు, పేదరికానికి, వివిధ సమస్యలకు కారణం పాపాలు పెరుగి పోవడమేనని అనడం విడ్డూరమన్నారు. పాపాలు తొలగి పోవాలంటే యాత్రలు జాతరలు కుంభమేళాలు పురస్కారాలు నిర్వహించడమే మార్గం అన్నట్టు అన్నవి శ్వాసాల్లో నేడుతున్నారని అన్నారు. మా కుంభమేళాలో అనేక అరాచకాలు జరిగాయని, అక్కడి నీరు పూర్తిగా కలుషితమైందని శాస్త్రజ్ఞులు చెబుతుంటే ఆ నీళ్లు తాగొచ్చుని అది పవిత్రమైన నీళ్లని స్వయంగా ఉత్తర ప్రదేశ్ మంత్రులు కేంద్ర మంత్రులు చెప్పడం అవివేకం అన్నారు. మరోవైపు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై విద్వేషపూరిత వాక్యాలు చేయడం సామాజిక విద్వేషమేనని అన్నారు. ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కాగానే అసెంబ్లీ నుంచి అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించి మోడీ చిత్రపటాన్ని ఆవిష్కరించడం భారతీయ సమాజానికి సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లౌకిక వ్యవస్థను కాపాడుతూ విద్య, వైద్యం, ఉద్యోగం, సమస్యల పరిష్కారం కోసం పనిచేయకుండా ఏ దేశము అభివృద్ధి చెందదని చరిత్ర చెబుతుందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ సామాజిక వ్యవస్థ రాజకీయ వ్యవస్థ సరైనటువంటి దారిలో ఉండాలంటే కార్మికులు, కర్షకులు, సమస్త ప్రజానీకం ఐక్యమై ఉధృతమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. విఠల్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి వర్గా సభ్యులు పి. నాగేశ్వర్, ఎల్. కోటయ్య, ఎం మీనా, ఎం. శ్రావణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ సత్తార్, ఎస్. కిషన్, కే. జంగయ్య, పి. శశికళ, ఎ.కృష్ణ, రామ్ కుమార్, మహేష్ దుర్గే,పి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహనా సదస్సు

**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 28(వార్త వేదిక సూర్య):**
శుక్రవారం రాచకొండ పోలీస్ కమీషనర్ గారి ఆదేశానుసారం, రాచకొండ యస్.ఓ.టి. ఎల్.బి.నగర్ ఇంచార్జ్ అడిషనల్ డి.సి.పి. శ్రీ యం.డి. షాకీర్ హుసేన్ గారి సూచనల మేరకు రాచకొండ ఏ.హెచ్.టి.యు. వారి ఆధ్వర్యంలో నాగోల్ హైదరాబాద్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 500 విద్యార్థులకు అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీమతి Nలక్ష్మి దేవి మరియు రాచకొండ ఏ.హెచ్.టి.యు. యస్.ఐ. K.రాములు నాయక్, యస్ .ఐ. G. వెంకట శ్రీను ,ఏ.యస్ .ఐ. పి. శ్రీనివాసరావు, మహిళ ఏ.యస్.ఐ. శ్రీమతి అనురాధ వారి ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగినది. యస్.ఐ. బాల, బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాల కార్మికులు, నిర్బంధ కార్మికులు, బాలికలు మరియు మహిళల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, పిల్లలపై లైంగిక వేధింపులు, లైంగిక దాడులు , బలవంతపు వ్యభిచారం, వేరే దేశాలకు అమ్మేయడం, యాచన,యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్ మరియు ప్రయాణంలో టి.సేఫ్ అప్లికేషన్, రోడ్డు భద్రత, డ్రగ్స్, ఈవ్ టిజింగ్ మరియు




కొత్త చట్టాలు %దీదీూ, దీదీూూ, దీూూ% లపైన అవగాహన కల్పించారు. మహిళలకు కొత్తగా పొందుపర్చిన చట్టాలపై అవగాహన కల్పించారు.

మహిళలు ఒంటరిగా ఆటోలలో, బస్సు లలో ప్రయాణిస్తున్నపుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే డయల్ 100 ను సంప్రదించాలని తెలపడం జరిగింది. మహిళలు పలు జాగ్రతలు పాటించి ధైర్యంగా ముందుకు సాగి ఎట్టి పరిస్థితి లోను ఎవరికీ కూడా భయపడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఒకవేళ సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురి అయితే సైబర్ క్రైమ్స్ డయల్-1930 ఉమెన్ హెల్ప్ లైన్-1091, 181, చైల్డ్ హెల్ప్ లైన్-1098/112, డయల్-100 & రోడ్ సేఫ్టీ మరియు ముందు జాగ్రత్త చర్యల గురించి కూడా వివరించారు.

# నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ చింతల రజనీకాంత్ గుప్తా


**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 28(వార్త వేదిక సూర్య):**
ఎల్ బి నగర్లో SBI బ్యాంక్ ఎదురుగా అమావాస్య సందర్భంగా. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల రజనీకాంత్ గుప్త ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ మరియు టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్ శ్రీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా మరియు బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు, ఇంటర్నేషనల్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ కొత్త మాస్ కిరణ్ కుమార్ గుప్తా, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి సునీల్ కుమార్, వనస్థలిపురం డివిజన్ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడు



సిటీ మొబైల్స్ అధినేత సతీష్ కుమార్ గుప్తా, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన డివిజన్ జనరల్ సెక్రెటరీ అభిషేక్ కుమార్,




ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కోశాధికారి మహేష్ కుమార్ గుప్తా, వనస్థలిపురం వాసవి కన్యకా పరమేశ్వరి మరియు ఆర్యవైశ్య సభ్యులు రామలింగేశ్వర రావు ,తాతయ్య , లోకేష్, హర్షిత్,అలాగే నమస్తే తెలంగాణ ఎడిటింగ్ లక్ష్మణ్ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ముఖ్యమైన దాతలు కుర్ర నాగరాజ్ కుటుంబ సభ్యులు మరియు ఎల్బీనగర్ వ్యాపార సంస్థ నాయకులు కాలనీవాసులు ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ బోనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## బిజేఎంసిలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని

# నిర్వహించిన కమిషనర్ శరత్ చంద్ర

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమీక్ష సమావేశాల ద్వారా అధికారులను అప్రమత్తం చేయడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర వెల్లడించారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ మేరకు పలు విభాగాల అధికారులు కమిషనర్ ఆదేశాలను అనుసరించి పనిచేయాలని సూచించారు.

ప్రధానంగా రంజాన్ మాసాంతరం వరకు పలు ఏర్పాట్లు, పలు వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, ట్రేడ్ లైసెన్స్ ల జారీ, ఎల్ ఆర్ ఎస్ సర్వే, అడ్వర్టైజ్మెంట్ పన్నుల వసూలు, ప్రాపర్టీ టాక్స్ వసూలు, అండర్ అస్సెస్డ్ వసూలు, ఇంజనీరింగ్ విభాగంలో పలు పనుల పురోగతి, స్వయం సహాయక సంఘాల వివిధ లక్ష్యాల సాధన, స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సిటిజన్ ఫీడ్బ్యాక్, తాగునీటి వనరులపై సమీక్ష వంటి వంటి అంశాలపై చర్చించారు. చర్చల మేరకు అధికారులు ఆయా ఆదేశాలను పాటిస్తూ అందరినీ సమన్వయం చేసుకొని పని చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మేనేజర్ ఈ మంజులత, డిప్యూటీ ఈఈ యాదయ్య, పలు విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే -ఐజేయూ సభ్యత్వ నమోదు ప్రారంభం..

## త్వరలో జిల్లా మహాసభలు

### యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

**మొయినాబాద్ ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లాలో టీయూడబ్ల్యూజే -ఐజేయూ బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

శుక్రవారం జిల్లా యూనియన్ కార్యవర్గ సమావేశం తొర్రుర్ లోని శ్రీరస్థు బ్యాంకెట్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3 వ తేదీ వరకు జిల్లాలో యూనియన్



సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిన తర్వాత జిల్లా మహాసభలు నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ మహాసభల సందర్భంగా జిల్లాలో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న జర్నలిస్టులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయా నియోజకవర్గాలకు జిల్లా కమిటీ బాధ్యులు, ఆయా ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు ఇంచార్జ్ లుగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు. జిల్లా బాధ్యులు సమిష్టిగా కృషి చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యునియాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, మాఫీసిల్ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ జాతీయ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సలీమ్ పాషా, సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు కటకం సుభాష్, ప్రసాద్, సంయుక్త కార్యదర్శులు జగన్ గౌడ్, రాజేష్,కోశాధికారి సంరెడ్డి శశిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాండు, వెగ్గలం శ్యామ్, బద్దుల మల్లేష్ యాదవ్, దర్శనం జంగయ్య, రచ్చ శేఖర్, ఆవంచ సురేందర్, పాల్గొన్నారు.






## మైలార్దేవ్పల్లి డివిజన్లో


# సమస్యల పరిష్కారానికి కృషి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైన తన దృష్టికి తేవాలని పరిష్కరిస్తానని రాజేంద్రనగర్ బిజెపి ఇన్చార్జ్ మైలర్ దేవ్ పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని శాంతినగర్ అయ్యప్ప స్వామి దేవాలయం పరిసర ప్రాంతాల్లో నూతన పైప్లైన్, సిసి రోడ్ల కోసం ఆయన జలమండలి మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. ఏ సమస్య ఎదురైనా తన దృష్టికి తేవాలని, వాటిని ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, రమేష్ రెడ్డి, తలారి చిన్న, రాజు, కొండల ముదిరాజ్, అంజి, మహమ్మద్, పాండు యాదవ్, శంకర్ రెడ్డి, జలమండలి మేనేజర్ రేణుక, ప్రసాద్, జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి, వర్కి ఇన్స్పెక్టర్ రాహుల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రిని పురస్కరించుకొని

# మంచిరేవులలో స్వామివారి ఊరేగింపు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంచిరేవులలో తెల్లవారుజామున మూడున్నర



గంటల ప్రాంతంలో పల్లకిలో శ్రీ వీరభద్ర బృంగీశ్వర స్వామి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్, మాజీ సర్పంచులు, మాజీ వైస్.ఎం.పి.పి, ఉప సర్పంచులు, వార్డు మెంబర్స్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శివరాంపల్లి ప్రాథమిక పాఠశాలలో

# స్వయం పరిపాలన దినోత్సవం

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపల్ పి



నర్సింహులు అన్నారు. శుక్రవారం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. మండల విద్యాధికారిగా టి.పుష్పాంజలి, ప్రధాన ఉపాధ్యాయు లుగా వై శ్రీవాణి, ఉపాధ్యాయులుగా అంకిత, అనురాధ, స్నేహారికా, రోహిణి, అమర్, వి కార్తీక్, బి కార్తీక్ తమ విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి నిర్మలాదేవి, జే.హరిత, ఎంపీ రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.

# బీజేఎంసీలో పారిశుధ్యంపై ప్రత్యేక కృషి

### - కమిషనర్ శరత్చంద్ర

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేత సేకరణకు ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ చంద్ర వెల్లడించారు. శు క్రవారం కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ హిమగిరి నగర్, మూడవ డివిజన్ మాధవి నగర్, నాలుగవ డివిజన్ హైదర్ షాక్ ఓట్లలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ అజీమ్, శానిటరీ జవాన్లు రామాంజులు, మల్లేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



# రామన్నపేట మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి

**కామ్రేడ్ రెబ్బసు రాములు సిపిఐ జిల్లా నాయకులు**




రామన్నపేట, ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):
కేంద్ర ప్రభుత్వం మరియు డేలిమిటేషన్ కమిటీ సమన్వయంతో కొత్తగా 2026 సంవత్సరంలో అసెంబ్లీ నియోజకవర్గం మరియు పార్లమెంట్ నియోజకవర్గాలు కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు పునర్విభజన చేపట్టబోతుంది అందుకు అనుకూలంగా భువనగిరి పార్లమెంటు పరిధిలో రామన్నపేట నియోజకవర్గాన్ని తిరిగి రామన్నపేట కేంద్రంగా ప్రకటించాలని శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా నాయకులు రెబ్బాస్ రాములు సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహ సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ ఏఐటీయూసీ మండల కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రామన్నపేట నియోజకవర్గం నాడు అసెంబ్లీ ఏర్పాటులో 1952 లో ఈ నియోజకవర్గానికి ఆరు మండలాలతో కలిపి రామన్నపేట అందుబాటులో ఉంటుందని గమనించి ఇక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా రామన్నపేట వలిగొండ, ఆత్మకూర్, మోత్కూర్, గుండాల, శాలిగౌరారం మండలంలోని రామంజాపురం ఉప్పు లంజా గ్రామాలు మరియు నార్కట్పల్లి మండలంలోని అమ్మనబోలు, పల్లెపాడు ,హంసలోని బాయి కలిపి నియోజకవర్గంగా రామన్నపేట కేంద్రం నియోజకవర్గం ప్రకటించడం జరిగినది నాట్ నుండి నేటి వరకు 2008 వ సంవత్సరం వరకు ఎలాంటి ఇబ్బందుల్లో ఇక్కడ ప్రజలకు జరగలే కానీ 2008 సంవత్సరంలో రామన్నపేట నియోజకవర్గం జనాభా శాతం తప్ప ఉన్నదని నియోజకవర్గాన్ని డెలివిటేషన్ కమిటీ రద్దుచేసి హుజూర్నగర్ మండలాన్ని అసెంబ్లీ కేంద్రంగా ప్రకటించారు రద్దు చేసే సమయంలో కేంద్రంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుంది ఇక్కడ నియోజవర్గం ఎమ్మెల్యేగా మాజీ మంత్రివర్యులు ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు రామన్నపేట నియోజకవర్గంలోని ప్రజలంతా పలు మండలాలలో ప్రజలు ఆయా పార్టీలు సిపిఐ సిపిఎం టిడిపి బిజెపి టిఆర్ఎస్ ఒక నెల రోజుల పాటు ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గాని ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి గాని ఇక్కడ పెడచెవిన పెట్టినారు అప్పటినుండి ఈ మండలాలు వలికొండ భువనగిరి కేంద్రానికి ఆత్మకూరు గుండాల ఆలేరు మండలానికి మోత్కూరు తుంగతుర్తి కేంద్రానికి రామన్నపేట ను నగరికల్ కేంద్రానికి ఆరు ముక్కలుగా విడదీశారు ఇక్కడ ప్రజల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అందుకే ఇప్పుడు జరిగే అసెంబ్లీ ప్రతిపాదనల భాగంగా 2025 నుండి 26 వరకు ఆయా రాష్ట్రాలలో ప్రతిపాదనలు జరుగుతున్న సందర్భంగా మన రాష్ట్రం నుండి కూడా రామన్నపేట నియోజకవర్గం కేంద్రంగా చౌటుప్పల నారాయణపురం వలిగొండ మోత్కూరు ఆత్మకూరు మండలాలను కలిపి రామన్నపేట పాత నియోజకవర్గ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్ కమిటీ ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని కోరుతూ మరియు డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అతి త్వరలో ఈ ప్రాంత ప్రజలను మరి వివిధ పార్టీల ప్రజా సంఘాల నాయకులను మాజీ సర్పంచులు ఎంపిటిసి లో జడ్పిటిసి లో కౌన్సిలర్లు ఈ ప్రాంత ప్రజల పక్షాన ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని అతి త్వరలో రూపొందిస్తామని అసెంబ్లీ నియోజకవర్గం రామన్నపేట అయ్యే అంతవరకు ఇప్పటినుండి 2026 వరకు ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని సిపిఐ మండల నాయకులు వీరమల్ల ముత్తయ్య ఊట్కూర్ బగమంతా రామోజీ నరసింహ చారి ఊట్కూర్ కృష్ణ కళ్లెం దశరథ రచ్చ యాదగిరి యాదగిరి జంపాల అంజయ్య ప్రభుత్వాన్ని కోరుతూ ఒక ప్రకటనలో తెలిపారు.






# శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించుకొని అశాస్త్రీయమైన పద్ధతులను దూరం చేసుకోవాలి

**మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వరంగల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం**

వరంగల్/వార్త వేధిక సూర్య :
వరంగల్ ప్రభుత్వ పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వరంగల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి బాగా చదువుకోవాలని, చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించుకోవాలని అశాస్త్రీయమైన పద్ధతులను దూరం చేసుకోవాలని గతంలో కొందరు శాస్త్రవేత్తలను అమానుషంగా మూఢనమ్మకాలతో చంపివేశారని మొన్ననే చిట్యాల మండలం, గరిమలపల్లిలో ఒక 70 సంవత్సరాల వృద్ధురాలని మూఢ నమ్మ కాలతో నలుగురు కలిసి ఘోరంగా చంపివేశారని మూఢ నమ్మకాల నిర్మూలన కోసం కొన్ని సంఘాలు పనిచేస్తున్నప్పటికీ ఇంకా ఇంకా మూఢనమ్మకాలు కొనసాగుతూనే ఉన్నాయని మీరం దరూ బాగా ఇష్టంతో చదువుకోవాలని మీలో శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించుకోవాలని మీ మీ రంగాలలో మూఢనమ్మకాల నిర్మూలన కోసం కృషి చేయాలని ఇప్పుడున్న పరిస్థితిలో మూఢనమ్మకాల వల్ల మన దేశంలో సగటున ఒక మనిషి జీవితంలో తన సంపాదనలో 30% మూఢనమ్మకాలకు ఖర్చు పెడుతున్నారని ఇలా ఖర్చు పెట్టి పెట్టి ఆర్థిక పరంగా ఆరోగ్యపరంగా నష్టపోతున్నా రని ఒక సర్వేలో తేలిందని మీరందరూ జ్ఞానవంతులుగా గొప్ప వ్యక్తులుగా ఎదగాలని దానికోసం నా వంతు సహాయం చేయగల నని ఒక ఆలోచనను నాటితే అది ఒక పనిగా ఎదుగుతుందని ఒక పనిని నాటితే అది ఒక అలవాటుగా ఎదుగుతుందని ఒక అలవాటును నాటితే అది ఒక వ్యక్తిత్వంగా ఎదుగుతుందని ఒక వ్యక్తిత్వాన్ని నాటితే అది ఒక బంగారు భవిష్యత్తుగా ఎదుగుతుందని ఆ బంగారు భవిష్యత్తు జీవితంతో పాటు సమాజాన్ని దేశాన్ని దేశ భవిష్యత్తును కూడా మారుస్తుందని మన దేశంలో మూఢనమ్మ కాలను అతిగా నమ్మి మానసిక రోగులుగా తయారవుతున్నారని తన ఆవేదనను వ్యక్తం చేస్తూ యువత మద్యపానానికి వ్యసనాలకు లోన వుతున్నారని మీరందరూ జాగ్రత్త వహించి జ్ఞానవంతులుగా గొప్ప వ్యక్తులుగా మారాలని ఉన్నత స్థానాలను అధిరోహించాలని మంత్రాలకు నిమ్మకాయలకు కొబ్బరికాయలకు చింతకాయలు రాలవని విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ఇలాంటి వాటివల్ల జీవితంలో నష్టపోకుండా జాగ్రత్త పడాలని కోరారు.

# మోత్కూరు టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ దినోత్సవ వేడుకలు

మోత్కూరు, ఫిబ్రవరి 28 (వార్త వేదిక సూర్య):
మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా రవీందర్ విలియమ్స్ హెూవే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మోత్కూర్ టైలర్స్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నూతన అధ్యక్షులు జిల్లా రవీందర్, అన్నారు. గౌరవ అధ్యక్షులుగా జిల్లా వేణు, అధ్యక్షుడు జిల్లా రవి ,ఉపాధ్యక్షులుగా పోచం కనకసేన , ప్రధాన కార్యదర్శిగా దండ సత్యం , కోశాధికారిగా ఎడ్ల చంద్రయ్య ,సహాయ కార్యదర్శిగా నిలిగొండ నర్సయ్య లను యూనియన్ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జిల్లా రవి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జిల్లా రవీందర్ మాట్లాడుతూ కుట్టు మిషన్ ని కనిపెట్టిన విలియం హెూవే జన్మదిన సందర్భంగా టైలర్స్ డే ని జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. టైలరింగ్ వృత్తిని నమ్ముకొని సాగే ప్రతి ఒక్కరి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ నాయకులు జిల్లా యాదయ్య,,దునుక అంజయ్య, పులకరపు రాజయ్య, రచ్చ ఈశ్వరయ్య, జుంజురు బిక్షపతి, దబ్బటి ఎల్లయ్య, నిలిగొండ అశోక్ ,జవ్వాజి వెంకటేశ్వర్లు, మహమ్మద్ జానీ ,మహేశ్వరం హనుమంతు, పోల్కం శేషయ్య , జెనిగల నర్సింహ్మా,, ఎం అనిల్ కుమార్, బిరుదు శ్రీను, దునుక సుదర్శన్, మేడిగ రవి, బాలగాని కృష్ణ, కొట్టూరి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలి

మోత్కూరు, ఫిబ్రవరి 28 (వార్త వేదిక సూర్య):
ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ప్రజా సమస్యలే నిరంతర కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కారానికి కృషి చేయాలని టి.యూ.డబ్ల్యూ.జె.(ఐ.జె.యూ) జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు వెలిమినేటి జాహంగీర్ ,సీనియర్ జర్నలిస్టులు కాయితాల నర్సిరెడ్డి, ఎస్.ఎన్. చారి లు అన్నారు. శుక్రవారం నాడు మోత్కూరులో టి.యూ. దబ్యూ. జె. (ఐ.జె.యూ) మోత్కూరు మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాల ఇస్తానన్న హామీ తక్షణమే అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగ్యుల తరహా మాదిరిగానే జర్నలిస్టుల ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలని కోరారు. అనంతరం. నూతన కమిటీ ఎన్నుకున్నారు. టి.యూ.డబ్యూ జె( ఐ.జె.యూ ) నూతన కమిటీ మోత్కూరు మండల గౌరవ అధ్యక్షులుగా ధబ్బేటి సోంబాబు గౌడ్, అధ్యక్షులు ఆకవరం శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి మాశెట్టి వెంకన్న ,ఉపాధ్యక్షులు గంట శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి బుంగపట్ల యాకయ్య, కోశాధికారి గుండు ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీనివాస చారి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నేరవేరుస్తానని అన్నారు.




ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సీనియర్ నాయకులు శాలువలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ సీనియర్ నాయకులు గౌరవ సలహాదారులు కాయితాల నర్సిరెడ్డి, ఎస్.ఎన్. చారి, మండల కమిటీ సభ్యులు ఎం డి. షాకీర్, చేపూరి అనిల్, కాపర్తి సైమాన్, ధబ్బేటి రమేష్, గాదెబోయిన నాగరాజు, వారాల నరేష్, పోచం కన్నయ్య, నర్రె సురేష్, ముషం శ్రీనివాస్, బుంగపట్ల యాకయ్య, గోవర్ధన్ రెడ్డి, సూరారం నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.



# హాల్ టికెట్ ఇవ్వని ప్రైవేటు కళాశాలపై చర్యలు తీసుకోవాలి : దబ్బటి శేఖర్

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):
సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ మార్చి 5 తేదీన ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న సంద ర్భంగా ఫీజుల పేరుతో ఇబ్బంది పెట్టిన విద్యార్థిని , విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వని ప్రైవేటు కళాశాల పై అధికారులు స్పందించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా దబ్బటి శేఖర్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.






# ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఏ.ఓ.

మోత్కూరు, ఫిబ్రవరి 28 (వార్త వేదిక సూర్య):
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండ గడప గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఏ.వో కీర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో పరిశుభ్రత ఆహార నాణ్యత పోషక విలువలు వంట సామాగ్రి నిర్మాణ విద్యార్థులకు అందుతుందా లేదా అని వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతను సమీక్షించే రెండో విడతలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ నిర్వహించినట్లు ఆమె చెప్పారు అనంతరం మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో అధికారుల ఆకస్మిక తనిఖీల వల్లనే మధ్యాహ్న భోజనం మరింత మెరుగుపడిందని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అవసరమైన మార్పులు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని కీర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు గంధం శ్రీనివాస రావు, ఏ.సత్తయ్య, పి.రాములు పాల్గొన్నారు.

# పల్లివాడ పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు

రామన్నపేట, ఫిబ్రవరి 28(వార్తా వేదిక సూర్య):
రామన్నపేట మండలం పల్లివాడ ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా



ర్థులు తమతమ సృజనాత్మకత తో వివిధ సైన్స్ గూడ్స్ తయారు చేసి ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు రాచకొండ సుధారాణి వారిని అభినందించారు. విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్ ఘనీరాం, పాల్వంచ హరికిషన్, ఉపాధ్యాయులు పాల్చొన్నారు.

# ముషిపట్లలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

మోత్కూరు ఫిబ్రవరి 28 (వార్త వేదిక సూర్య):
మోత్కూరు మండలం ముషిపట్ల గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత వార్షికోత్సవాలు ఫైనాన్షియల్ లిట్రాసి వీక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టి.జి.బి.ఫీల్డ్ ఆఫీసర్ అమృతరాజు మాట్లాడుతూ బడ్జెట్ కోసం చిట్కాలు, అకౌంటు ఓపెనింగ్ ,




మైక్రో సేవింగ్ ,వినియోగదారుల రక్షణ చట్టాలపై మహిళ సంఘం సభ్యులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు యుగంధర్ మహేష్ నగేష్ దామోదర్ రెడ్డి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 28-02-2025, శుక్రవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 19,09,151/-**

**శ్రీ స్వామి వారికి 728 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 36,400/- |
| ప్రధాన బుకింగ్ | - | 85,150/- |
| కైంకర్యములు | - | Nill |
| సుప్రభాతం. | - | 9,400/- |
| బ్రేక్ దర్శనం. | - | 1,12,500/- |
| వ్రతాలు | - | 54,400/- |
| వాహన పూజలు | - | 3,000/- |
| VIP దర్శనం | - | 1,65,000/- |
| ప్రచారశాఖ | - | 17,850/- |
| పాతగుట్ట | - | 12,080/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,91,500/- |
| యాదఋషి నిలయం | - | 33,114/- |
| సువర్ణ పుష్పార్చన | - | 47,916/- |
| శివాలయం | - | 6,000/- |
| శాశ్వత పూజలు. | - | 35,000/- |
| పుష్కరిణి | - | 800/- |
| ప్రసాదవిక్రయం | - | 7,42,750/- |
| లాకర్స్ | - | 480/- |
| అన్నదానం | - | 1,06,061/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 5,49,300/- |
| ఇతరములు | - | 74,800/- |








## మోత్కూరులో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**మోత్కూరు, ఫిబ్రవరి 28 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ని సాయి చైతన్య ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త నోబెల్ బహుమతి గ్రహీత సి.వి.రామన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు వినూత్న రీతిలో వారు స్వయంగా రూపొందించిన పరికరాలు, యంత్రాలు, శాస్త్రసాంకేతికపై అవగాహనతో ప్రదర్శించారు. విద్యార్థులు, ఆవిష్కరణలు, వినూత్న ఆలోచనలు పలువురిని ఆకట్టుకున్నట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బుర్రెడ్డి కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బి.రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు నిలిగొండ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దాచారం గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ లో మధ్యాహ్నం భోజనం తనిఖీ

**మోత్కూరు, ఫిబ్రవరి 28 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలం దాచారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని శుక్రవారం నాడు మండల పంచాయతీ అధికారి (ఎం.పి. ఓ ) పైళ్ల జనార్దన్ రెడ్డి ఆకస్మికంగా




తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో సమస్యలు తెలుసుకొని వారితో భోజనం చేశారు. పాఠశాల పరిధిలో కిచెన్ గది,నీటిసౌకర్యాలు, మూత్రశాలలు, స్థితిగతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు వెంకటేశం ఫుడ్ కమిటీ సభ్యులు వీరయ్య ఉన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో


**మోత్కూరు,ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఫైళ్లను జాప్యం లేకుండా సులభ తరంగా అందేలా చర్యలు తీసుకోవాలని భువనగిరి ఆర్డీవో ఎం కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం నాడు మోత్కూరు తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన



ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా తహశీల్దార్ కార్యాలయంలో భూమి రికార్డుల నిర్వహణ, పట్టాదారు పాస్ పుస్తకాలు పైలు స్థితిగతులను ప్రజలకు అందుతున్న అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సివిల్ సప్లై గోధాం ను పరిశీలించారు. గోదాంలో ఉంచిన బియ్యం బియ్యం నిల్వల సరపర ,నాణ్యత, భద్రత ప్రమాణాలు, తుకాల పరిశీలన సరైన రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. అనుమానస్పద ఉన్న నిల్వలను విచారణ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి. రాంప్రసాద్, ఆర్ ఐ లు సుమన్, శ్రీనివాస్ సివిల్ సప్లై సిబ్బంది బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రవీందర్ రెడ్డి సేవలు ఆదర్శప్రాయం

**మోత్కూరు, ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
ఉపాధ్యాయ వృత్తిలో వివిధ పాఠశాలలో 35 ఏళ్లుగా నిర్విరామంగా పనిచేసి నేడు పదవీరమణ చేస్తున్న రాజిడి రవీందర్ రెడ్డి సేవలు ఆదర్శప్రాయమని రెడ్ క్రాస్ సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గుఱ్ఱం లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు .శుక్రవారం నాడు మండల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి పదవీరమణ సందర్భంగా స్థానిక జి.ఎం. ఆర్.పంక్షన్ హాల్‌లో జరిగిన ఉద్యోగ పదవీ రమణ సభ నిర్వహించారు. అనంతరం ఎం. ఈ.వో. తీపిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజేందర్ రెడ్డి ఉపాధ్యాయుల వృత్తిలో




పాఠశాలకు సమయపాలన పాటిస్తూ వచ్చేవారన్నారు 35 ఏళ్లలో అనేకమంధి విద్యార్థులను అక్షరాలను తీర్చిదిద్దారన్నారు. అనంతరం పదవీరమణ చేసిన రవీందర్ రెడ్డినిపలువురు ఉపాధ్యాయులు,ఆత్మీయులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.ఈ.ఓ.మన్నే అంజయ్య, డి.టి.ఎఫ్.నాయకుడు బోళ్ల హన్మంత్ , పి.ఆర్.టి.యు.నాయకుడు గాదె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## లోకదాలత్ ను వినియోగించుకోవాలి

**సీనియర్ సివిల్ జడ్జి కం మండల్ లిగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎస్ ఉషశ్రీ, ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ శిరీష**

**రామన్నపేట, ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
సత్వర న్యాయం రాజీమార్గమే రాజమార్గం అనే పిలుపుతో నిర్వహించే లోకదాలత్ ను,వినియోగించుకోవాలని మండల లిగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ ఉషశ్రీ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శిరీష, లు పిలుపునిచ్చారు. శుక్రవారం సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో క్రైమ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ మీటింగ్‌లో వారు మాట్లాడుతూ నేరం చేసి సంవత్సరాల కొద్దీ కోర్టుల చుట్టూ తిరగకుండా లోకాదాలతో సమస్యలను ఇరు పార్టీలు పరిష్కరించుకోవాలని వారు కోరారు మార్చి 8 న జరిగే మెగా లోకాదాలతో ఎక్కువ కేసులను పరిష్కారం చేసే దిశగా పోలీసులు, ప్యానల్ లాయర్స్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థలు, కేసుల రాజీ కోసం ప్రయత్నించి లోకాదళతులో ఎక్కువ కేసులు పరిష్కారం చేయాలని



వారు కోరారు
ఈ కార్యక్రమంలో వలిగొండ ఎస్సై యుగంధర్, రామన్నపేట ఎస్సై మల్లయ్య, మోత్కూర్ ఎస్సై నాగరాజు, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట రెడ్డి , దంతూరి సత్తయ్య, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నోముల స్వామి, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంఘం 3వ మహాసభ

**మోటకొండూరు,ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
మోటకొండూరు మండల కేంద్రంలో సిపిఐ ఆఫీస్ ఆవరణలో తెలంగాణ రైతు సంఘం మోటకొండూరు 3వ మహాసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ హాజరై సంయుక్తంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా డాక్టర్ సామి నాథన్ కమిటీ సూచనల మేరకు అన్ని రకాల పంటలకు అయ్యే ఖర్చుకు అదనంగా మరో 50% కలిపి మద్దతు ధరను నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని చేసిన వ్యతిరేక నల్లచట్టాలను రద్దు పరచాలని మన జిల్లాలలో మూసి పక్షాన చేయాలని రైతులు వేసిన పంటలో నష్టం జరుగుతుందని పంటకు గిట్టుబాట ధర కల్పించాలని గంధమల రిజర్వాయి చేయాలని ఎన్నో ఆందోళన చేసాం యాదాద్రి జిల్లాలో బాగా పాల ఉత్పత్తి ఉంది కావున ప్రతి రైతుకు పాడి పశువులు కొనుక్కోవడం కు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వాలి పాడి రైతులకు సబ్సిడీ పై దాన సప్లై చేయాలి పాడి రైతులకు చెల్లించవలసిన బోనస్ డబ్బులు చెల్లించాలి మండలాలలో అన్ని గ్రామ కమిటీలు వేసి పార్టీల కు అతితులుగా రైతులకు సమస్యలు ఇక్కడనే



మార్కెట్ కమిటీ ఉండాలి ఎరువులు క్రీం సంహారక మందులు గోదాములు ఏర్పాటు చేయాలి వ్యవసాయ పరిపతిక సంఘం బ్యాంకు మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి గొలుసు కట్టు చెరువులను నింపాలి రైతుల పండించిన పంటను నిల్వ కొరకు స్టోరోజిగోదాము నిర్మించాలి 60 సంవత్సరాలు నిండిన పత్తి రైతుకు 6000 పింఛన్ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం ఆలేటి బాలరాజు నల్ల యుద్ధం రెడ్డి రేగుయాదయ్య పైల రామ్ రెడ్డి గంగాధర్ రాజయ్య బీరకాయల మల్లేష్ ఆడెపు నర్సింహులు పుల్ల కొమురయ్య మార బోయిన దేవరాజు నల్ల రాములు సొప్పరి సోములు బీరకాయల పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరందక ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

**మోత్కూరు, ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
భూగర్భ జలాలు అడిగంటి నిరందక ఎండిపోయిన పంటపొలాలకు ప్రభుత్వం ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇచ్చి రైతులను



ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో బావిలో నీరు అడిగంటి ఎండిపోయిన దడిపల్లి సైదులు వరిపొలాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....మండలం లోని ఫలు గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి బోర్లు, బావులు ఎండిపోయి వరిపంట ఎండిపోయిందని, ఎంతో ఆశతో ఎకరానికి దాదాపు 30 వేల రూపాయల పెట్టుబడి పెట్టి, రెండు నెలల పాటు కష్టపడి వరిపంట వేస్తే, నిండు పొట్ట దెశలో నీళ్ళులేక నిలువునా ఎండిపోయిందని, రైతులు దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు..
ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, వెండి యాదగిరి, చింతకింది రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.




## రోటరీ క్లబ్ భువనగిరి అధ్వర్యంలో లైబ్రరీకి బుక్స్ బహుకరణ

**పేద విద్యార్థుల భవిష్యత్ కోసమే మా ప్రయత్నం**
**విద్యార్థులు మా సేవలు వినియోగించుకోవాలి**

**యాదాద్రి,ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
మహాత్మా జ్యోతిబాపూలే ఎస్ వో ఈ అనంతరంలో గల లైబ్రరీకి రోటరీ క్లబ్ భువనగిరి ద్వారా 45 వేల రూపాయల ఐఐటీ నీట్ సివిల్ ఫౌండేషన్ బుక్స్ పేద విద్యార్థుల కోసం లైబ్రరీకి అందించడం జరిగింది, డిగ్రీ అండ్ పీజీ కళాశాలల రాష్ట్ర ఆధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణ రెడ్డి అడ్వకేట్ ఎంఏ రహీం దాతలుగా నిలిచి లైబ్రరీకి బుక్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిగ్రీ అండ్ పీజీ కళాశాలల రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ స్టేట్ స్టేట్ మొత్తానికి ఎస్ ఓ ఈ క్యాంపస్ మన భువనగిరి పరిసర ప్రాంతంలో ఉందని వారికి ఐఐటి నీట్ బుక్స్ పేద విద్యార్థులకు అందించడం ద్వారా వారు ఈ బుక్స్ లైబ్రరీ ద్వారా ఉపయోగించుకొని మంచి ఫలితాలను పొందుతారని అదేవిధంగా ఈ విద్యార్థు లందరూ సైంటిస్టులు మేధావులుగా నిలుస్తారని రాబోవు భవిష్యత్తు అంతా ఈ విద్యార్థులదే అని ఆ సంకల్పంతోనే ఈ పేద విద్యార్థులకు ఐఐటి నీట్ బుక్స్‌ను అందిస్తున్నామని అదేవిధంగా ఈ విద్యా ర్థులకు అండగా ఉంటానని భవిష్యత్తులో కూడా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ జిల్లా స్వప్న మాట్లాడుతూ రోటరీ క్లబ్ భువనగిరి వారు మా లైబ్రరీకి సుమారు 4 5వేల రూపాయల బుక్స్ ఇవ్వడం ద్వారా మా విద్యార్థులకు లైబ్రరీ ద్వారా చదువుకోవడానికి అవకాశం ఉందని వారు బుక్స్ ను ఉపయోగించుకొని భవిష్యత్తు సైంటిస్టులుగా ఐఐటి ఫౌండేషన్ పొందుతారని మా గురుకులానికి ఇంతటి బుక్స్ అందించిన రోటరీ క్లబ్ భువనగిరి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని బుక్స్ నీ ఉపయోగించుకొని మంచిర్యాంకులు పొందుతామని మా మంచి పౌరులుగా తయారు చేస్తామని దేశ సేవలో పాల్గొనే విధంగా మా విద్యార్థులను తయారు చేస్తామని ఆమె సూచించారు .మా విద్యార్థులు లైబ్రరీలు ఉపయోగించుకొని మంచి ర్యాంక్స్ పొందుతారని ఆశిస్తున్నానని ప్రిన్సిపాల్ జిల్లా సప్న తెలిపారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కరికె నర్సింగరావు సెక్రటరీ కూచిపట్ల సత్యనారాయణ , డిప్యూటీ గవర్నర్ సింగనబోయిన నరసింహ యాదవ్ ,సెక్రటరీ జ్ఞాన ప్రకాష్ రెడ్డి , అసిస్టెంట్ గవర్నర్ ఏంపల్ల వెంకటరెడ్డి, ట్రెజరర్ ఇటుకల దేవేందర్ చారి, మహాత్మా జ్యోతిబాపూలే అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## టైలర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించిన దశరథ గౌడ్

**ఆత్మకూర్ (యం),ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
మండల కేంద్రం లో టైలర్ల దినోత్సవం సందర్భంగా ఆదర్శ నంది అవార్డు గ్రహీత మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీ గడ్డం దశరథ గౌడ్ ఆత్మకూరులోని టైలర్లకు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టైలర్లుసాయిని బాబు, మురరిశెట్టి అశోక్, మాద నరసయ్య రంగస్వామి, రంగ శీను, పాల్గొన్నారు.

## ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసిన బీజేవైయమ్ నాయకులు


**ఆత్మకూర్ (యమ్)ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్ర



మంలో ఆత్మకూరు మండల బీజేవైఎం అధ్యక్షులు పైల్ల ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి మధు సోషల్ మీడియా మండల కన్వీనర్ బండారి సాయికుమార్, బొజ్జ పవన్ వనం మధు తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ రామలింగేశ్వర స్వామి రథోత్సవం

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
పట్టణ కేంద్రంలోని శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పూలతో అందంగా అలంకరించిన రథంపై స్వామివారిని ప్రతిష్టించి పురవీధుల



గుండా ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండువ గ నిర్వహించారు . భక్తులు స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కుడికాల బిక్షపతి , మాజీ ఇంచార్జ్ సర్పంచ్ గడ్డం వెంకటేష్ , ఉపాధ్యక్షులు చిక్క అశోక్ , ఆడెపు బావనా ఋషి, ప్రధాన కార్యదర్శి పొట్ట బత్తిని ధనంజయ, సహాయ కార్యదర్శి భోగ అయ్యన్న , తంతరపల్లి యాదగిరి, పొట్టబత్తిని గిరి , కోశాధికారి భోగ శ్రీరాములు, ధర్మకర్తలు కుడికాల మల్లేష్ , పొ ట్ట బత్తిని కృష్ణ, జానకి రాములు , కొంగరి ఇస్తారి , భోగ నరసింహ, జట్ల దుర్గయ్య , లంగారు సాయి, ముషం నవీన్ , కుక్క బాలయ్య, చెక్క తిరుమలేష్, యంబ లక్ష్మి, నల్ల నరసమ్మ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజారోహణం

**భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
పురపాలక కేంద్రంలోని బసవ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దేవాలయంలో శుక్రవారం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గణపతి పూజ, పుణ్యావాచనం, ధ్వజారోహణం, పుట్ట బంగారం, రుద్రాభిషేకం, నైవేద్య నివేదన, మంగళహారతి, మంత్రపుష్పం తీర్థ ప్రసాదం పూజా కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ ఏనుగు మహిపాల్ రెడ్డి, ధర్మకర్తలు వనం లక్ష్మణ్, కర్నాటి పురుషోత్తం



, సిద్ధ గొని మహేష్,నోముల యాదిరెడ్డి , మైసగొని మహేష్ , కొండమడుగు చంద్రయ్య, ప్రేమ్ కుమార్,జింకల జయసూర్య , గాజుల కళావతి ఒంటెద్దు యాదమ్మ, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను:**

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## భారత ఆహార సంస్థతో ఆసుపత్రుల ఎంప్యానెల్మెంట్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
ఉమ్మడి నల్గొండ జిల్లా లో మిల్లర్ల నుండి సి యం ఆర్ ధాన్యం సేకరిస్తూ, ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తూ తద్వారా దేశ ఆహార భద్రత లో కీలక పాత్ర వహిస్తున్న భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) నల్గొండ జిల్లా కార్యాలయంతో ఆసక్తి గల, అర్హులైన ఆసుపత్రుల యాజమాన్యాలు ఎంపానల్మెంట్ అయి తమ ఉద్యోగులకు సేవలందించవచ్చని సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు.

ఈ సందర్భంగా జారీ చేసిన పత్రికా ప్రకటనలో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సంస్థకు చెందిన సుమారు 150 మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మరియు సుమారు 500 పైగా విశ్రాంత ఉద్యోగుల కుటుంబ సభ్యుల సౌకర్యార్థం ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఆసక్తి గల ఆసుపత్రుల నుండి ఎంపనెల్మెంట్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. బిల్లుల పరిష్కారంలో, తమ సంస్థ త్వరితగతిన చెల్లింపులు జరుపుతుందనీ, ఉద్యోగులు లేదా ఆసుపత్రి యాజమాన్యం క్లెయిమ్ చేసిన వారం రోజుల్లోగా సంబంధిత బిల్లు చెల్లింపు జరుగుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు సంస్థ ప్రతినిధి సతీష్ రెడ్డి (మొబైల్ నంబరు – 9492886060) ని సంప్రదించాల్సిగా కోరారు.

## భూమిలేని పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

### మార్చి 6న పట్టణ పేదల సదస్సు ఇంటింటికి కరపత్రాల పంపిణీ

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని గ్రామీణ పేదలకు ఇచ్చిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణ పేదలకు వర్తింపచేయాలని, సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నలగొండ పట్టణ విలీన పంచాయతీలైన ఆర్జాలబావి, చర్లపల్లి ప్రాంతాలలో మార్చి 6న జరుగు పట్టణ పేదల



సదస్సు కరపత్రాన్ని విడుదల చేసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం 6 గ్యారంటీల లో భాగంగా భూమిలేని పేద మహిళలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి, గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. భూమిలేని పేదలు గ్రామాల్లో ఉన్న పేదలే పేదల? పట్టణాల్లో ఉన్న వారు పేదలు కారా అని ప్రశ్నించారు. పట్టణాల్లో నివాసం ఉంటూ భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి విలీన శివారు ప్రాంత ప్రజలకు జీవనోపాధి కోసం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని విలీన పంచాయతీలు శివారు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న భూమిలేని పేదలందరూ మార్చి 6న దొడ్డి కొమరయ్య భవన్లో జరిగే పట్టణ పేదల సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గంజి నాగరాజు బత్తుల వెంకటేశం గౌరీదేవి మధుసూదన్ గంజి రాజేష్ సరస్వతి ప్రమీల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ పట్టణంలో నిర్వహించిన టైలర్స్ డే వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 (వార్త వేదిక సూర్య):**
టైలరపాల్గొన్నారకరించుకుని మేరు కులస్థుల ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన జెండాను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అవిష్కరించారు, అనంతరం పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్ లో టైలర్స్ యునియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయారు.




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి శరీర ఆకృతికి తగ్గట్టు అందంగా బట్టలు కుట్టి, సమాజంలో గౌరవాన్ని, హుందాతనాన్ని పెంచేది. కేవలం మేరు కులవృత్తి దారులు మాత్రమే అనే విషయాన్ని మరిచిపోరాదు. టైలర్ షాపులలో కుట్టించే బట్టలు శరీర ఆకృతికి తగ్గట్టు అందంగా ఉండడమే కాకుండా దీర్ఘ కాలం మన్నికగా ఉండి, ఎన్నిసార్లు ఉతికిన పాడవకుండా ఉండడం ప్రత్యేకత అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మేరు కులస్థులు, టైలర్స్ షాపు యజమానులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ మహాసభ జయప్రదం చేయండి

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28. (వార్త వేదిక సూర్య):**
నల్లగొండ ఏఐటియుసి ఆఫీసులో జరిగే నల్లగొండ పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ)7వమహాసభను జయప్రదం చేయాలని నల్లగొండలో కరపత్రం రిలీజ్ చేశారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి నూనే వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ డివిజన్ అధ్యక్షులు కేవీఎస్ రెడ్డి, కార్యదర్శి విశ్వనాధుల లెనిన్, జిల్లా నాయకులు సకినాల అంజయ్య పాల్గొంటున్నారని అన్నారు. పట్టణంలో



భవన నిర్మాణ కార్మికుల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు రూపొందిస్తామని అన్నారు . కావున పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు గుండె రవి కార్యదర్శి రేవల్లి యాదయ్య కోశాధికారి గోపగోని నరసింహ కార్యవర్గ సభ్యులు గుల్లి నరేందర్ పిల్లి భాస్కర్ పోతపాక వెంకన్న కుర్ర స్వామ నాయక్ కత్తుల కొండయ్య ఖమ్మంపాటి జానయ్య ముష్టిపల్లి మురళి చింత బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాస వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : నల్గొండ డీఎస్పీకే శివరాంరెడ్డి

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28. (వార్తా వేదిక సూర్య):**
నల్గొండ ఎస్. పి శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, నల్గొండ డి. ఎస్. పి కె శివరామ్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజాశేఖర్ రెడ్డి, నల్గొండ పట్టణ శాంతి కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో నల్గొండ డి. ఎస్. పి శివరాం రెడ్డి గారు మాట్లాడుతూ, ముస్లింలు అందరూ రంజాన్ మాస ఉపవాస దీక్షలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ఏమైనా సమావేశాలు కానీ, సామూహిక ప్రార్ధనలు ఏర్పాటు చేసుకోవాలనుకుంటే ముందుగా పోలీస్ వారికి తెలియజేయాలని, తద్వారా పోలీస్ వారు బందోబస్తు ఏర్పాట్లు చేసుకుంటారని, ప్రార్ధనల సమయంలో వాహనాలను రోడ్ల పై నిలిపి ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా చూడాలని ముస్లిం సోదరులకి తెలియజేశారు. ఇట్టి సమావేశంలో కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ పోలీస్ వారికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని, పోలీస్ వారి సూచనలను తప్పకుండా పాటిస్తామని తెలియజేశారు .అనంతరం నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజాశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రంజాన్ మాసం ముస్లిం సోదరులకి ఎంతో పవిత్రమైనది అని దానిని ప్రశాంతమైన వాతావరణం లో





జరుపుకోవాలని తెలుపుతూ, పట్టణంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలని, తద్వారా, వాటిని నివారించగలుగుతామని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న వారికి సి. సి కేమరా ల ప్రాముఖ్యత, నేరస్తులని గుర్తించటం లో వాటి యొక్క ప్రాధాన్యత గురించి చెపుతూ ప్రతి ఒక్కరూ తప్పకుండా సి. సి కేమరా లు అమర్చుకోవాలని, కాలనిలోని కూడళ్లలో కచ్చితంగా సి. సి కేమరా అనేది ఉండాలని, వాటి ప్రాధాన్యత కాలనీ ప్రజలకి అర్దమయ్యేలా చెప్పాలని తెలియజేశారు.

ఇట్టి సమావేశంలో నల్గొండ డి.ఎస్.పి కె శివరాం రెడ్డి, నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి , ట్రాఫిక్ సిఐ రాజు , ఎస్. ఐ లు శంకర్, సందీప్ రెడ్డి, సైదులు, ముస్లిం మత పెద్దలు, శాంతి కమిటీ సభ్యులు, నల్గొండ పట్టణ కౌన్సిలర్లు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక పాలసీని మారిస్తే తప్పదు మరో ఉద్యమం

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య):**
టీజీఎండిసి ఎండి సుశీల్ కుమార్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇసుక లారీ యజమానుల సంఘాల అధ్యక్షుల తోటి ఖైరతాబాద్ లోని టీజీఎండిసి కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీజీఎండిసి ఎండి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను డోర్ టు డోర్ డెలివరీ చేయాలనే ఆలోచనలో భాగంగా ఇసుక పాలసీలో మార్పులు చేయనున్నట్టు లారీ యజమానుల సంఘాల ప్రతినిధులకు తెలిపారు. దానికి స్పందించిన ఇసుక లారీల ప్రతినిధులు దేశానికే ఆదర్శంగా ఉన్నటువంటి తెలంగాణ ఇసుక పాలసీని మారిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ముక్త ఖంఠంతో ఖండించారు. ఎందుకంటే ఈ యొక్క నూతన ఇసుక పాలసీ వలన వినియోగదారుడు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా వినియోగదారులతో పాటు ఇసుక రవాణాదారలమైన మేము కూడా తీవ్రంగా నష్టపోతామని ప్రభుత్వానికి ఇసుక లారీల ప్రతినిధులు తెలియజేయడం జరిగింది, దేశానికే ఆదర్శప్రాయమైనటువంటి మన తెలంగాణ ఇసుక పాలసీలో కొన్ని సూక్ష్మ లోపాలు ఉన్నాయి సూక్ష్మ ఆ లోపాలను సవరించుకుంటే ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటుగా వినియోగదారులు కూడా ఇసుక అందుబాటు ధరలో దొరుకుతుంది ఉదాహరణకు ఇసుక క్వారీలలో లోడింగ్ ను వేగవంతం చేయాలి,అదేవిధంగా ఆన్లైన్ ఇసుక బుకింగ్ లో టీజీ ఆన్లైన్ వల్ల జరుగుతున్నటువంటి



మోసాలను వెంటనే పసిగట్టి ఇసుక బుకింగ్ విధానంలో పారదర్శకతను పెంచాలి,ఇసుక క్వారీలలో కాంటాలను ఏర్పాటు చేసి ఓవర్ లోడ్ ను అరికట్టాలి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సీనరేజ్ కడుతున్నాము కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడనైనా అన్లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించాలి అని ఇసుక లారీ యజమానుల సంఘాల ప్రతినిధులు అధికారులకు తెలియజేయడం జరిగింది. కాదూ,కూడదు అని నూతన ఇసుక పాలసీని తెచ్చి దేశానికే ఆదర్శప్రాయంగా నిలిచినటువంటి తెలంగాణ ఇసుక పాలసీని మారిస్తే గనక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి లక్షలాది కుటుంబాలు రోడ్ల మీద పడే అవకాశం ఉంటది కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వానికి ఆయా సంఘాల నాయకులు అభిప్రాయం తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సుర్వి యాదయ్య గౌడ్,సుర్వి రాజు గౌడ్,నర్రి వెంకన్న,ఎండి సలీం,కాసుల జంగయ్య గౌడ్,బల్వంత్ రెడ్డి,కృష్ణ గౌడ్,జగదీష్ యాదవ్,కృష్ణ,కాసుల మహేష్ గౌడ్,కొండే శ్రీశైలం,దేవనబోయిన మహేష్ యాదవ్,గుండు లింగన్న గౌడ్, కొసనం శేఖర్ రెడ్డి,పందుల యాదగిరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వంటల గణేష్ యాదవ్, నర్రి లింగస్వామి మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ నల్గొండ పర్యటన జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 (వార్త వేదిక సూర్య):**
సిపిఎం తెలంగాణ రాష్ట్ర నూతన కార్యదర్శి కామ్రేడ్ జాన్ వేస్లీ శనివారం నల్గొండకు వస్తున్నా సందర్భంగా మర్రిగూడ బైపాస్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి సైకిల్ మోటార్స్ ర్యాలీ ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున తెలియజేశారు.

ఆయన శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు ..ఈ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు,



మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల జిల్లా కమిటీలు సభ్యులు, నల్గొండ పట్టణములోని వివిధ కార్మిక, యూనియన్ రంగాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు హాజరువుతున్నారని అన్నారు.

రూట్ మ్యాప్.. బైపాస్ రోడ్డు నుండి పెద్దగాడియారం సెంటర్, సిపిఎం ఆఫీస్ వరకు సీపీఎం ఆఫీస్ లో 11.30 కి పత్రికా మీడియా వేలేకరుల తో ప్రెస్ మీట్ ఉంటుంది. తర్వాత కోటిరెడ్డి ఫంక్షన్ హాల్ లో విస్తృత సమావేశం ఉంటుందని తెలిపారు. సిపిఎం జాతీయ మహాసభాల ముసయిదా తీర్మానం, రాజకీయ తీర్మణం పైన చర్చ ఉంటుంది. ముఖ్య అతిధి జాన్ వేస్లీ , మరియు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జులకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరరెడ్డి పాల్గొంటారు.





## నార్కెట్ పల్లి మండలం, అక్కనపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన మెడికల్ అధికారి డాక్టర్ వరూధినికి సోకాజ్ నోటిస్ జారీ.

### అనుమతి లేకుండా విధులకు గైర్ హాజరైతే చర్యలు తప్పవు. మరోసారి హెచ్చరించిన జిల్లా కలెక్టర్

**నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28. (వార్త వేదిక సూర్య):**
నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం నార్కెట్ పల్లి మండలం, అక్కనపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరు రిజిస్టర్ ను,మందుల స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు.

తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరూధిని ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా, సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరైనట్లు సిబ్బంది ద్వారా ఆమె నిర్ధారించుకున్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎవరు విధులకు గైర్ హాజరు కావద్దని జిల్లా యంత్రాంగం పదేపదే అధికారులు, సిబ్బందికి తెలియజేస్తున్నప్పటికీ డాక్టర్ వరూధిని ఉన్నతాధికారుల అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం లేకుండా,ఎలాంటి సెలవు పెట్టకుండా విదులకు గైర్హాజరు కావడం ఆమెకు విధుల పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నదని, అందువల్ల ఆమెపై క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వరూధినికి షోకాజ్ నోటీసు జారీ చేశారు.

పి హెచ్ సి సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, తదితరులకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మందుల స్టాక్ రిజిస్టర్ను తనిఖీ సందర్భంగా ఎలాంటి మందులు ఇస్తున్నారని? చికిత్స ఎలా చేస్తున్నారని? స్టాఫ్ నర్స్, తదితరుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న చికిత్స, వారి పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు, అలాగే చిన్న పిల్లలకు ఇచ్చే టీకాలు ,తదితర వివరాలను అడిగారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా మంచి సేవలు అందించాలని, అందరిని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. సమస్యాత్మక కేసులు వచ్చినట్లయితే నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి పంపించాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం చిన్న నారాయణపురం లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .కళాశాల హాస్టల్ కిచెన్ ను, స్టోర్‌ను, అలాగే వంట సరుకులు, కూరగాయలు, పప్పు దినుసులు అన్నిటిని పరిశీలించారు. వంటగది శుభ్రంగా లేకపోవడంపై ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి వంటగది అపరిశుభ్రంగా ఉన్నట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి ప్రశ్న, జవాబుల ద్వారా విద్య సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థినిలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. కాగా తమ కళాశాల హాస్టల్ కు పక్కా భవనాన్ని మంజూరు చేయాలని ప్రిన్సిపల్, సిబ్బంది జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేయగా పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ వెంకట్ నార్కెట్‌పల్లి తహసిల్దార్ వెంకటేశ్వర రావు, తదితరులు ఉన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఐఐటీపీ మొయినాబాద్‌లో 24వ బ్యాచ్ పాస్సింగ్ ఔట్ పెరేడ్

**వివిఐపిల భద్రతలో జగిలాలు వాటి పాత్ర గణనీయంగా ఉపయోగపడుతుంది**

**తెలంగాణ ఇంటెలిజెన్స్ డిజి .బి.శివధర్ రెడ్డి**

మొయినాబాద్ ఫిబ్రవరి 28(వార్త వేదిక సూర్య): మండల కేంద్రం లో గల ఐఐటీపి మొయినాబాద్ లో 24వ బ్యాచ్ పాస్సింగ్ ఔట్ పెరేడ్ నిర్వహించారు. ఈ కార్యమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఇంటలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి పాల్గొన్నారు. వివిఐపి ల భద్రతలో జగిలాలు వాటి పాత్ర గణనీయంగా ఉపయోగపడుతుంది అన్నారు, అన్ని రకాల ట్రైనింగ్ పూర్తి చేసికొని 24వ బ్యాచ్ లో 72 జగిలాలు రక్షణ బాధ్యతలు నిర్వహించే దుకు సిద్ధంగా ఉన్నాయి మొయినబాద్ లో ఉన్న ఈ ఐఐటిపి అన్ని వసతులతో మెరుగైన శిక్షణ కేంద్రంగా దేశంలోనే అగ్రగామిగా ఉన్నది, మన రాష్ట్ర జగిలాలకే కాకుండా అన్ని రాష్ట్రాల జగిలాలకు ఇక్కడ ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు

## మైలార్‌దేవ్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు


గండిపేట్, (వార్త వేదిక సూర్య): విద్యార్థుల్లో వైజ్ఞానిక ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని డివిజన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వై సుజాత అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని దుర్గా నగర్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ డే లో పాల్గొన్నారు. విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ ల ద్వారా వైజ్ఞానిక రంగంలో



ఆసక్తిని పెంపొందించడం గొప్ప విషయం అని అన్నారు. ఈ మేరకు సైన్స్ టీచర్లు చూపుతున్న చొరవ మరువలేనిదని వివరించారు. ఇదే విధంగా విద్యార్థులు మరిన్ని ఆలోచనాత్మక, పరిశోధన అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, వెంకటరాములు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అబినందనియం

మహబూబాబాద్, ఫిబ్రవరి 28(వార్త వేదిక సూర్య): ఈరోజు మహబూబాబాద్ జిల్లాలో మొదటిరోజు 1000 మంది పదవ తరగతి విద్యార్థులు టాలెంట్ టెస్ట్ రాసినట్లు ఎస్ఎఫ్ఐ నేతలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు



గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు మహబూబాబాద్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పవన్ రాకేష్ జిల్లా నాయకులు చందు సురేష్ వీరేందర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు తన వంతుగా సేవ చేస్తా

**మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్**

గండిపేట్, ఫిబ్రవరి 28(వార్త వేదిక సూర్య): పట్టినాగులపల్లి ప్రజలకు తాను ఎప్పుడు సేవా కార్యక్రమాలను చేస్తానని మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ అన్నారు. శుక్రవారం పాల లలిత కూతురి వివాహం నేపథ్యంలో తన వంతుగా ఆర్థిక సహాయాన్ని చేశారు. రూ. 16 వేలు అందించి తన ఉదారతను చాటుకున్నారు. అనంతరం మాజీ సర్పంచ్ స్వరూప నాగేష్ మాట్లాడుతూ.. ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటేనే నిజమైన సంతోషం కలుగుతుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ నిర్వహిస్తానని తెలిపారు.







## అక్షర హైస్కూల్లో ఘనంగా సైన్స్ డే ముందస్తు మహిళా దినోత్సవము, ఆరోగ్య శిబిరం

ధంతలపల్లి, ఫిబ్రవరి 28(వార్త వేదిక సూర్య): మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని స్థానిక అక్షర స్కూల్ కారస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ సింగారపు యాకయ్య ఆధ్వర్యంలో జరిగినటువంటి సైన్స్ డే ముందస్తు మహిళా దినోత్సవం అత్యద్భుతంగా మరియు పాఠశాలలోని నర్సరీ నుండి పదో తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా చేసినటువంటి సైన్స్ ఎగ్జిబిట్స్ అందరినీ ఆశ్చర్య మంత్రం ముగుతులను చేశాయి. అదేవిధంగా ముందస్తు మహిళ దినోత్సవ సందర్భంగా నిర్వహించినటువంటి క్రీడా పోటీలు వారి వయసుతో నిమిత్తం లేకుండా పాల్గొన్నటువంటి విధానం ప్రతి ఒక్క మదిని ఆలోచింపజేసింది ఇట్టి క్రీడా పోటీల్లో పాల్గొని గెలుపొందిన మహిళా మణులందరికీ బహుమతులు అందజేయడం జరిగింది అదేవిధంగా ముఖ్యంగా స్కూల్లో జరిగినటువంటి హెల్త్ క్యాంప్ లో సుమారుగా 390 మంది వారి రక్త శాంపిల్స్ మరియు రాండమ్ షుగర్ టెస్ట్ పరీక్షలకు హాజరు కావడం జరిగింది ఇది స్కూల్ చరిత్రలో నాభూతో నా భవిష్యత్తు అని కరస్పాండెంట్ యాకయ్య గారు ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ ఆడపిల్లల విలువల గురించి చెప్పడము జరిగింది. ఈ కార్యక్రములో ఎస్ వి ఎస్ గ్రూప్ సంస్థల వై స్ చైర్మన్ సువర్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క విషయం గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తిరునగరి శ్రీధర్, కో-ఆర్డినేటర్లు సుకన్య పద్మ నాగిన మరియు రఘురాం, అశోక్ రెడ్డి, మల్లయ్య,అనిల్, సైధమ్మ ,భవానీ దీనా, శిరీష, ఫర్హానా , నవ్య , అనూష, మంజుల, భవాని, అరుణ,సంధ్య, స్వరూప, నవ్య, మరియు విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.



## సూర్యం సేవలు చిరస్మరణీయం

తొర్రూర్,ఫిబ్రవరి 28(వార్త వేదిక సూర్య): తొర్రూర్ డివిజన్ కేంద్రానికి చెందిన వ్యాపారి, లయన్స్ క్లబ్ కు, సేవలందించిన కీ. శే మాజేటి పూర్ణ సూర్యారావు ఈ నెల 18న అనారోగ్యం తో మృతి చెందారు. వారి ఇంటి వద్ద దశ దిన కర్మ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిదురాల నవీన్ కుమార్ అధ్యక్షత సంస్మరణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ డా. కే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ,సూర్యం సేవలు చిరస్మరణీయం అని ఆధ్యాత్మిక, ధార్మిక, సేవా కార్యక్రమం లలో ధాత గా సహకారం అందజేశాదని సౌమ్యులు అని అన్నారు.సుందర సత్సంగ్ వాసవి క్లబ్, గోశాల సభ్యులు తదితరులు పాల్గొని సూర్యారావు చిత్రపటానికి పుష్పాలతో నివాళి తెలిపి సూర్యారావు తో ఉన్న అనుబంధంను, అయన దాతృత్వాన్ని గుర్తు చేసుకున్నారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ కార్యక్రమంలో అయన కుమారుడు చంద్రప్రకాష్, భార్య రాజేశ్వరి, సోదరుడు నర్సింహా రావు,కోడలు స్వాతి కూతుర్లు అల్లుళ్ళు ఆయా సంఘాల భాద్యులు వెంకట్ రెడ్డి,, డా.ఎస్. రాంనర్సయ్య,సరేష్, గోపాల్, ఇమ్మడి రాంబాబు, ఏ.మోహన్ రెడ్డి,చలువాది సత్యనారాయణ, కుమారస్వామి ఎం.రమేష్, రఘుపతి,చిత్రపు పురుషోత్తం రావు,బి. వెంకన్న,బంధువులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

తొర్రూర్, ఫిబ్రవరి 28(వార్త వేదిక సూర్య): ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తమ బకాయిలు చెల్లించాలని కోరుతూ డిపో మేనేజర్ పద్మావతికు పలు బకాయిల వివరాలతో వినతి పత్రం అందజేశారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు గట్టు ప్రభాకర్,జి.రాంచంద్రయ్య, సోమన్నలు మాట్లాడుతూ డిపో లో సుమారు 130 మందికి పైగా ఉన్నారని వీరికి 2017 నుండి పి ఆర్ సి, సవరించిన ఆర్ పి సి, ఈ. ఎల్, గ్రట్యూవిటి,టీ. ఎస్. సి ఎరియర్స్ తదితర బకాయిలు ఒక్కొక్కరికి వారి వారి పే స్కేల్ కు అనుగుణంగా సుమారు లక్ష రూపాయల నుండి రెండు లక్షల వరకు బకాయిలు ఉన్నాయని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని వెంటనే చెల్లింపులు జరిగేలా కోరుకుంటూ వినతి పత్రం ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమం లో టి. వి స్వామి, బి. వెంకటయ్య, ఎల్లయ్య, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.



## క్రెడిట్ కార్డ్ స్కామ్..

**మీ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచుతాం అంటూ కాల్ చేసే సైబర్ మోసగాళ్ళతో జాగ్రత్త**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



నల్లగొండ టౌన్,ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య): మీ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచడానికి మీకు ఫోన్ కాల్ ద్వారా లేదా, ఎస్ఎంఎస్ వస్తున్నట్లయితే, అది సైబర్ మోసగాళ్ళ పని అయ్యి ఉంటుదని వారి పట్ల జాగ్రత్త గా ఉండలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచే ఆఫర్‌తో సైబర్ మోసగాళ్ళు బ్యాంక్ ఉద్యోగిగా నటిస్తూ మాట్లాడి మిమ్మలను నమ్మించి సి వి వి, ఓటిఫి,ఇతర వివరాల వంటి తెలుసుకొని క్రెడిట్ కార్డ్ హోల్డర్ యొక్క సున్నితమైన డేటాను పొంది మీ క్రెడిట్ కార్డు లో ఉన్న లిమిట్ ను ఖాళీ చేస్తారని అన్నారు.అటువంటి కాల్స్ వస్తే నమ్మకండి, ముఖ్యంగా మీ కార్డు సి వి వి, నంబరు ఓటీపీ వంటి వివరాలను ఎవ్వరికీ చెప్పవద్దని తెలిపారు. ఏలాంటి సంఘటనలు జరిగిన వెంటనే సైబర్ క్రైమ్‌ని www.cybercrime.gov.in నందు లేదా 1930 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేసి రిపోర్ట్ చేయగలరు.

## గాంధీజీలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

- ఘనంగా గాంధీజీలో జాతీయ సైన్స్ దినోత్సవం
- సైన్స్‌తోనే దేశం అభివృద్ధి జరుగుతుంది...
- ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు...
- విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేవే సైన్స్ ప్రయోగాలు

చండూరు,ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య): సైన్స్ తోనే దేశం అభివృద్ధి చెందుతుందని,విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీ పరిధిలోనిగాంధీజీ విద్యాసంస్థలలో ఏర్పాటు





చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొని సర్ సి.వి,రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు విధాల సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. అలాగే విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడతుందని అన్నారు.ఆధునిక భారతీయ విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా, ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేసిన వ్యక్తుల్లో సర్ సివి రామన్ అగ్రగణ్యుడని అన్నారు. రామన్ ఎఫెక్ట్ గౌరవార్థం ఫిబ్రవరి 28వ తేదీన భారతదేశ మొత్తం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటుందని తెలిపారు. 1930వ సంవత్సరంలో నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి భారతీయ శాస్త్రవేత్త సర్ సివి రామన్ అని, ఆయన సైన్స్ కు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని 1954 సంవత్సరంలో భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించిందని తెలిపారు. తదనంతరం సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించిన విద్యార్థులకు, క్విజ్ పోటీలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినం దించారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శివపార్వతుల కళ్యాణానికి ముస్తాబైన శ్రీ మల్లికార్జున బ్రమరాంబిక ఆలయం

పెద్ద శంకరంపేట్ (వార్త వేదిక సూర్య) ఫిబ్రవరి 28 : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గురుపాదుగుట్ట శ్రీ మల్లికార్జున బ్రమరాంబిక స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ముస్తాబయింది శనివారం నుండి ఉత్సవాలు ప్రారంభం అవుతాయని ఆలయ కమిటీ అధ్యక్షులు గజ్జరి కనక రాజు తెలిపారు సుమారు 100 సంవత్సరాల నుండి పూర్వికులు నుంచి ఇక్కడ ఘనంగా జాతర బండ్లు ఊరేగింపు జరుగుతున్నాయని ఇప్పటి కూడా అలాగే కొనసాగిస్తున్నామని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బండ్ల ఊరేగింపు తో మల్లికార్జున భ్రమరాంబిక స్వామి వారిని దర్శించుకోవటనికి ప్రజలు తరలివస్తారని ఇట్టి కార్యక్రమం 1వ తేదీన శనివారం రోజున సస్యశ్రీ పుణ్యా వచన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామికి రుద్రాభిషేకం ఆకు పూజ అన్నపూజ గణపతి హవన జరుపబడును 2వ తేదీన ఆదివారం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున కళ్యాణ మహోత్సవం అన్నదాన వితరణ బండ్లు ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు ఈ దైవ కార్యక్రమానికి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందగలరని గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## మణికొండ మున్సిపాలిటీలో జాతీయ సైన్స్ డే

**- పాల్గొన్న మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కే నరేందర్ రెడ్డి**

గండిపేట్, (వార్త వేదిక సూర్య): మణికొండ మున్సిపాలిటీ పరిధిలో జాతీయ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా మణికొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా



పేరుతో జాతీయ సైన్స్ దేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ కే నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మేరకు ఉపాధ్యాయులు చొరవ చూపి విద్యార్థులకు జ్ఞానాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి కాంత్ రెడ్డి, రాజేష్, స్కూల్ ప్రిన్సిపాల్ నిరంజన్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

గండిపేట్, (వార్త వేదిక సూర్య): సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను చాటుతాయని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శ్రీ చైతన్య అత్తాపూర్ బ్రాంచ్ లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎల్కేజీ నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొని 253 సైన్స్ ప్రాజెక్టను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ



ప్రదర్శనలు చూసి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సైన్స్ ఫెయిర్ తో తోటి స్నేహితుల ఆలోచనలతో కలుపుకొని ప్రాజెక్టు చేసి చూపడం ఉపయోగపడుతుందని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సైన్స్ ఫెయిర్లు ఇంకా ఉపయోగపడనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ప్రిన్సిపల్ పుష్ప, రీజినల్ ఇంచార్జ్ శ్రీకాంత్, అనిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి శాంతినగర్‌లో సిసి రోడ్డు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరిన బొక్క ప్రభాకర్ రెడ్డి

గండిపేట్, (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి శాంతినగర్ లో సిసి రోడ్డు కోసం నిధులు మంజూరు చేయాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్



డివిజన్ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి మహేష్ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ను వారు మర్యాదపూర్వకంగా కలిసి నిధులు మంజూరు పై చర్చించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం నిధులు మంజూరుకు సిద్ధంగా ఉందని ఎస్సీ, ఎస్టీ కాలనీ అభివృద్ధి నిమిత్తం సర్కిల్ పరిధిలో రూ. 2.5 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. ఈ మేరకు తక్షణమే మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ అనుమతి అనంతరం పనులు ప్రారంభించాలని సర్కిల్ ఈ ఈ నరేందర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, రూ. 20వేలు జరిమానా

**- చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి**



చౌటుప్పల్, ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య): చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోయిలగూడెం గ్రామంలో బంగారు నగల కోసం ఒక వృద్ధురాలిని హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు శిక్ష ను విధిస్తూ శుక్రవారం భువనగిరి సెషన్ కోర్టు మెజిస్ట్రేట్ తీర్పునిచ్చినట్లుగా చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఎసిపి తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన వృద్ధురాలితో ఎటువంటి విభేదాలు లేకపోయినా, కేవలం శరీరం మీద ఉన్న బంగారు నగలు దోచుకునే ఉద్దేశంతో, అదే గ్రామానికి చెందిన పరిచయం ఉన్న ఐటిపాముల రామాంజనేయులు (46) వృద్ధురాలితో కలిసి మద్యం సేవించి, ఆమెను గొంతుకోసి హత్య చేసిన సంఘటనలో నిందితుడు రామాంజనేయులు చేసింది నేరం రుజువు కావడంతో భువనగిరిలోని సెషన్సు కోర్టు అతన్ని దోషిగా నిర్ధారించి నిందితుడికి లిజీవిత ఖైదు శిక్ష తో పాటు రూ.20 వేలు జరిమానా మీ స్టేట్ తీర్పు చెప్పడం జరిగిందని, ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ రెడ్డి వాదనలు వినిపించారని ఏసీపీ మధుసూదన్ రెడ్డి తెలిపారు.



## న్యాయవ్యవస్థపై దాడులు జరగవద్దంటే న్యాయవాదులకు రక్షణ చట్టాలు కావాలి

**- లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి స్వామి కురుమ**



చౌటుప్పల్,ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య): రంగారెడ్డి జిల్లా కోర్టు మెజిస్ట్రేట్ జడ్జి పైన జరిగిన దాడికి నిరసంగా అన్ని కోర్టులలో శుక్రవారం న్యాయవాదులు విధులను బహిష్కరించి న్యాయవాదులకు రక్షణ చట్టాలు కావాలని నిరసన తెలియజేస్తున్నారు అందులో భాగంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బోనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ను ఆశ్రయించి న్యాయమూర్తులకు,న్యాయవాదులకు రక్షణ చట్టాలు రావాలని చెప్పేసి మానవ హక్కుల కమిషన్ లో కేసు ఫైల్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్రి స్వామి న్యాయవాది మాట్లాడుతూ మా యొక్క పోరాటం న్యాయవాదులకు రక్షణ చట్టాలు వచ్చేవరకు ఉంటుందని తెలియజేశారు. విధి నిర్వహణలో ఉన్నటువంటి జడ్జిపైనే చెప్పులతో తయారు చేస్తున్నటువంటి వ్యక్తులు ఉన్న సమాజంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు మెరుగ్గా ఉండాలంటే న్యాయవాదులకు రక్షణ చట్టాలు ఉండాలన్నారు. న్యాయమూర్తుల పైన న్యాయవాదుల పైన జరిగేటటువంటి దాడులపైన సమగ్రమైన దర్యాప్తు జరిపించి రక్షణ చట్టాలు ఏర్పడవలసినటువంటి ఆవశ్యకతను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని మానవ హక్కుల కమిషన్ ని ఈరోజు ఆశ్రయించి కేసు ఫైల్ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జల్ల రమేష్ లాయర్స్ పోరం సోషల్ జస్టిస్ రాష్ట్ర కార్యదర్శి, అఖిల గ్రామపంచాయతీ కార్యదర్శి దయ్యాల మాణిక్ రావు, న్యాయవాదులు హనుమంత్ పటేల్ తెలంగాణ సామాజిక చైతన్యత నాయకులు మషం చంద్రశేఖర్ అనేక మంది జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన వారందరికీ ధన్యవాదాలు

**టీచర్ ఎమ్మెల్సీ బీజేపీ నల్లగొండ జిల్లా కన్వీనర్ లోకన బొయిన రమణ ముదిరాజ్.**



నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28(వార్త వేదిక సూర్య): నల్లగొండ -వరంగల్ -ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కష్టపడిన వారందరికీ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల బిజెపి పార్టీ నల్లగొండ జిల్లా ఇన్చార్జి లోకరబోయిన రమణ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఆరంభమైన సందర్భం నుండీ గురువారం వరకు సహకరించి నిత్యం శ్రమించిన ఉపాధ్యాయులకు, తపస్ జిల్లా కమిటీకి, బిజెపి నాయకులకు, నియోజకవర్గాల టీచర్స్, ఎమ్మెల్సీ కన్వీనర్లు, కో కన్వీనర్లకు, మండలాల కన్వీనర్లకు, కోకన్వీనర్లకు పోలింగ్ స్టేషన్ల ఇన్చార్జిలకు వివిధ విభాగాల శ్రేణులకు, వాట్సాప్ గ్రూపు సభ్యులకు, టీచర్స్ ఎమ్మెల్సీగా పోటీ చేసిన పులి సర్వోత్తమ్ రెడ్డి కి ఓటు వేసిన అధ్యాపకులకు మరియూ సమన్వయం చేసిన నల్లగొండ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి కి ధన్యవాదములు..

# తూతూ మంత్రంగా పిసిబి టాస్క్ ఫోర్స్ సమావేశం

**అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన బాధిత రైతులు**

**ఫిర్యాదారులందరితో కలిసి మరోసారి టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించాలి**

**బాధిత రైతు గుమ్మి దామోదర్ రెడ్డి**



చౌటుప్పల్, ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య): చౌటుప్పల్ డివిజన్లోని దండు మల్కాపురం, ఎల్లగిరి, దోతిగూడెం, అంతమ్మ గూడెం తదితర గ్రామాలలో విచ్చలవిడిగా నెలకొల్పిన బృందావన్ లాబరేటరీ, శ్రీ జయ లాబరేటరీస్, వినీత్ లాబరేటరీస్, హాజేలో లాబరేటరీ, బృందావన్ లాబరేటరీ, ఆర్కెమిడీస్, విజె సాయి, కెమిక్ లైఫ్ సైన్స్, ఎస్ విఆర్, రావొస్, ఆప్టిమస్ తదితర రసాయన పరిశ్రమలు తాగే నీటిని, పీల్చే గాలిని, తినే పంటలను, భూమిని కలుషితం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న దానిపై ఆయా గ్రామాల రైతులు, ప్రజలు అనేకమార్లు చేసిన ఫిర్యాదుల మేరకు ఆయా పరిశ్రమలలో తనిఖీలు నిర్వహించి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పిసిబి ఉన్నత అధికారులపై బాధిత రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పిసిబి మెంబర్ సెక్రటరీ అధ్యక్షతన సనత్ నగర్లోని రాష్ట్ర కార్యాలయంలో తూతూ మంత్రంగా టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించినట్లుగా భారత రైతులు, ప్రజలు ఆరోపించారు.

ఈ టాస్కోర్స్ సమావేశంలో పాల్గొనుటకు ఆయా గ్రామాల నుండి బాధిత రైతు గుమ్మి దామోదర్ రెడ్డి తో పాటు 15మందికి పైగా ఫిర్యాదుదారులు అనేక వ్యయ ప్రయాసలకోర్చి సమావేశంలో పాల్గొనేందుకు హైదరాబాదులోని కార్యాలయానికి చేరుకోగా ఫిర్యాదుదారులరిని మీటింగ్ హాల్లోకి రానివ్వకుండా కేవలం కొన్ని పరిశ్రమలపై అభ్యంతరాలు తెలుపుటకు మాత్రమే ఒకరిద్దరు ఫిర్యాదుదారులను మాత్రమే అనుమతించడంతో ఫిర్యాదుదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పిసిబి ఉన్నత అధికారులతో వాదన చేశారు.

తామందరినీ టాస్క్ ఫోర్స్ సమావేశంలోకి రానివ్వాలని డిమాండ్ చేశారు. అధికారులు వారి కోరికను పట్టించుకోక పోవడంతో అధికారుల తీరు పట్ల నిరసన వ్యక్తం చేశారు. మా అభ్యంతరాలను తెలుపుటకు మా ఫిర్యాదుదారులందరినీ సమావేశానికి అనుమతిస్తూ మరోసారి టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించాలని, కాలుష్య కారక పరిశ్రమలకు సహకారం అందిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కాలుష్య కారక పరిశ్రమలను మూసివేసి తమ ఆరోగ్యాలను ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

# విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

**విధులకు హాజరుకాని డాక్టర్ శ్రావణ్ కు షోకాస్ నోటీస్**

**పేషంట్లతో ప్రేమగా మాట్లాడాలి**

**నార్మల్ డెలివరీల సంఖ్యను పెంచాలి**

**చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



చౌటుప్పల్,ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య): ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది తమ విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం స్థానిక సంస్థల జిల్లా ఆదరణ కలెక్టర్ గంగాధర్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పేషెంట్లతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. పేషంట్ల పట్ల పారా మెడికల్ సిబ్బంది అనుసరిస్తున్న విధానం సరైంది కాదన్నారు. పద్ధతి మార్చుకోవాలని పేషెంట్ల పట్ల ప్రేమగా మాట్లాడాలని, ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు సిబ్బంది వ్యవహరించే తీరు వల్లనే సగం రోగం నయమవుతుందనే విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. ఆసుపత్రిలో డాక్టర్లు వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. విధులకు గైర్హాజర్ అయిన డాక్టర్ శ్రావణ్ కు షోకాస్ నోటీస్ జారీ చేశారు. తమ విధుల పట్ల ఎవరు



నిర్లక్ష్యంగా వ్యవహరించిన చర్యలు తప్పమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్యను పెంచాలని, ఆసుపత్రిలో డెలివరీలను వారానికి రెండు రోజులు కాకుండా ప్రతిరోజు నిర్వహించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే విధంగా ప్రోత్సహించే డాక్టర్లు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారికి వారికి కావలసిన మందులను అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్లు, వైద్య సిబ్బంది పనితీరు పట్ల ఫిర్యాదులు చేయడం కోసం ఆసుపత్రి ముందు ఫిర్యాదుల బాక్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని, తమ చిరునామాలు లేకుండానే ఎవరైనా ఫిర్యాదులు చేయవచ్చునని, ప్రతి సోమవారం వచ్చిన ఫిర్యాదులపై ఆర్డిఓ పరిధిలో ఆర్డీవో, తన పరిధిలోకి వచ్చే ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి పనులపై ఆరా తీశారు. కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ హరికృష్ణ, డాక్టర్ అలివేలు, డాక్టర్ చింతకింది కాటమరాజు తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసమే క్షేత్రస్థాయిలో పరిశీలన

**పరిసరాల పరిశుభ్రతను పాటించాలి..**

**ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం**

**యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

చౌటుప్పల్, ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య): ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లుగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 16, 20 తదితర వార్డులలో శుక్రవారం స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వార్డులలోని పలువురి ఇండ్లకు స్వయంగా వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా వార్డులలోని కాలీప్లట్లలో పేరుకుపోయిన చెత్తాచెదారంను గమనించారు. ప్రధానంగా త్రాగునీటి సమస్యను ఎక్కువగా ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ రేషన్ కార్డులు ఎంతమందికి ఉన్నాయి, కొత్తగా ఎంతమందికి వచ్చాయి, ఇందిరమ్మ ఇండ్లు



ఎవరికైనా వచ్చాయా, రేషన్ కార్డులు, ఇండ్లు, పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారా, దరఖాస్తులు చేసుకోని అర్హులైన వారు ఎవరైనా ఉంటే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ముందుగా ప్లాట్లు ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఖాళీ ప్రదేశాలలో చెత్త చేదారము పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. త్రాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాగేందుకు ఫిల్టర్ నీటి కంటే భగీరథ నీరు మంచినీరు అని నీటిని కాచి చల్లార్చి వడపోసుకొని తాగితే మంచిదన్నారు. ప్రజలు తమ సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీవో శేఖర్ రెడ్డి, స్థానిక మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, మండల తహసిల్దార్ హరికృష్ణ, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, డాక్టర్ చింతకింది కాటమరాజు తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు కాలనీలవాసులు ఉన్నారు.

# ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ, ఫిబ్రవరి 28 (వార్తా వేదిక సూర్య): నల్గొండ జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి కి తెలిపారు.



ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ అంశాలపై శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు ,ఎస్పీలు, కమిషనర్ ఆఫ్ పోలీస్, మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

నల్గొండ జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణ విషయమై చేసిన ఏర్పాట్ల పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అడగాగా జిల్లా కలెక్టర్ సమాధానం ఇస్తూ మార్చి 5 నుండి 25 వరకు నిర్వహించనున్న ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 28722 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందుకై జిల్లా వ్యాప్తంగా 57 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, పరీక్షల నిర్వహణ విషయమై ఈనెల 24న సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించామని, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధింపు, జిరాక్స్ కేంద్రాల మూసివేత, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లఏర్పాట్లన్నిటిని పూర్తి చేసామని, ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ సిఎస్ కు వివరించారు.

ఇంటర్ పరీక్షల సందర్భంగా ఏర్పాటు చేయనున్న పోలీస్ బందోబస్తు పై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ కాన్ఫిడెన్షియల్ మెటీరియల్, ప్రశ్నపత్రాలు ఏర్పాటు చేసే చోట పోలీసు భద్రత కు గార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల సందర్భంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తామని, ఎక్కడ మాల్ ప్రాక్టీస్ జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేస్తామని, 144 సెక్షన్ ను కచ్చితంగా అమలు చేస్తామని, పరీక్ష రోజున జిరాక్స్ కేంద్రాలను మూసివేసే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా అధికారులతో మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ డివైస్ లను తీసుకు వెళ్లకుండా తనిఖిని కట్టుదిట్టం చేయాలని, అందరూ సమన్వయంతో పనిచేసి ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రత్యేకించి ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ప్రథమ చికిత్స తో పాటు, ఓఆర్ఎస్ పాకెట్లు ఏర్పాటు చేయాలని ,అన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించాలని, జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, ఎవరు పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకు




వెళ్లకుండా చూడాలని, తాగునీరు ఏర్పాటు చేయాలని, ఎవరైనా వినికిడి లోపం ఉన్నవారికి స్ట్రికర్లను ఏర్పాటు చేయాలని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.

అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. సాధ్యమైనంతవరకు ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలని, మార్చి 31 లోపు రెగ్యులరేషన్ చేసుకున్న వారికి 25% రిబేట్ ఇస్తున్న విషయాన్ని విస్తృతంగా తెలియజేయాలని సూచించారు.

అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ ఆమిత్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**